సమస్త ప్రక్షాళనం

# సత్యమేవ జయతే



తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 138, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 16-06-2026 పేజీలు : 12 వెల : 2/-



# ప్రపంచానికి ఊరట

- అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం- హర్మూజ్‌పై ఆంక్షల ఎత్తివేత
- అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం ఖరారు
- హర్మూజ్ జలసంధిపై నౌకాదళ దిగ్గంధనాన్ని ఎత్తివేసిన డొనాల్డ్ ట్రంప్
- ఈనెల 19న శాంతి ఒప్పందంపై సంతకాలు
- ధ్రువీకరించిన ఇరాన్

అమెరికా-ఇరాన్ మధ్య నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే దిశగా కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అటు ఇరాన్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఈ నెల 19న స్విట్జర్లాండ్‌లో ఒప్పందంపై సంతకాలు జరగనున్నాయి. డీల్‌లో భాగంగా ఎలాంటి సుంకాలు లేకుండా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నారు. హర్మూజ్‌లో నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా మళ్లీ యథావిధిగా సాగుతుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ట్రంప్ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ట్రూత్ సోషల్' వేదికగా వెల్లడించారు.

"ఇరాన్‌తో శాంతి ఒప్పందం ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా పూర్తయింది. ఈ ప్రయాణంలో భాగస్వాములైన అందరికీ నా హృదయపూర్వక అభినందనలు! వ్యూహాత్మక ప్రాంతమైన హర్మూజ్‌ను ఇకపై ఎలాంటి టోల్ లేదా రుసుము లేకుండా అంతర్జాతీయ రవాణా కోసం ఉచితంగా తెరవడానికి అనుమతించాను. అలాగే, అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే ఎత్తివేస్తున్నా. ప్రపంచ దేశాలు ఇక తమ నౌకల ఇంజన్లను స్టార్ట్ చేయండి. అంతర్జాతీయ మార్కెట్‌లోకి చమురు ప్రవాహాన్ని యథావిధిగా కొనసాగించండి"

**19న ఒప్పందంపై సంతకాలు**

ఈ శాంతి ఒప్పందం కుదరడంలో పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, తుర్కియే దేశాలు దౌత్యపరమైన మధ్యవర్తిత్వం వహించాయి. రాబోయే జూన్ 19 నాడు స్విట్జర్లాండ్ వేదికగా ఇరు దేశాల ప్రతినిధులు ఈ చారిత్రాత్మక శాంతి పత్రాలపై అధికారికంగా సంతకాలు చేయనున్నారు. అమెరికా విధించిన ఆంక్షలు, సైనిక దిగ్బంధనం ఒక్కసారిగా తొలగిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు రవాణా మళ్లీ ఊపందుకోనుంది. ఈ ఒప్పందం మిగతా 2లో

## భారత్, స్లోవేకియా బంధాలకు కొత్త అధ్యాయం

- సమగ్ర భాగస్వామ్యానికి శ్రీకారం- మోదీ, ఫికో ద్వైపాక్షిక భేటీ
- భారత్-స్లోవేకియా సంబంధాలను సమగ్ర భాగస్వామ్యం స్థాయికి పెంచిన ఇరు దేశాలు
- తొలిసారి స్లోవేకియాలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- కార్మిక వలసలు, డిజిటల్ టెక్నాలజీపై కీలక ఒప్పందాలు



2లో



2లో

## పెట్టుబడులకు భారత్ స్వర్గధామం.. రాష్ట్ర అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం కావాలి

- భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో భేటీ
- ఏపీ అభివృద్ధిలో సింగపూర్‌ను కీలక భాగస్వామిని చేయాలన్న చంద్రబాబు
- ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచన
- ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్న సీఎం
- వెంచర్ కాపిటలిస్టులతో సమావేశమై, రాష్ట్రంలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని విజ్ఞప్తి





2

## కిషన్‌రెడ్డి వల్లే మెట్రో సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బందులు : సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే మెట్రో రైలు నిర్మాణం
- రూ.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ.22 వేల కోట్లకు పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు
- ఐఆర్‌ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన
- ఎన్‌ఓసీ ఇస్తే చాలన్న సీఎం
- బీజేపీ, బీఆర్‌ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు
- హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపణ



2లో

## బ్రిటన్ ప్రభుత్వం సంచలన నిర్ణయం... 16 ఏళ్ల లోపు వారికి 'నో సోషల్ మీడియా'

- 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం విధించిన యూకే
- పిల్లల మానసిక ఆరోగ్యం, భద్రతే లక్ష్యమన్న ప్రధాని కీర్ స్టార్మర్
- టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ సహా ప్రధాన ప్లాట్‌ఫామ్‌లకు వర్తించనున్న నిబంధనలు
- నిర్ణయాన్ని స్వాగతించిన స్వచ్ఛంద సంస్థలు

## అమెరికా, ఇరాన్ శాంతి డీల్‌ను స్వాగతించిన ప్రపంచ దేశాలు



2లో

- యూఎస్, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం
- ఈ డీల్‌ను స్వాగతించిన ప్రపంచ దేశాధినేతలు
- పశ్చిమాసియాలో ఆర్థిక స్థిరత్వం, పునరుద్ధరణకు, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని వ్యాఖ్యలు

## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం.. ఢిల్లీలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు





2లో

## దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది.. కానీ..



2లో





## తుదిదశలో అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు నివేదిక కోసమే ఎదురుచూస్తున్నాం

- ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై స్పందించిన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఈ దురటనకు సంబంధించిన దర్యాప్తు తుదిదశలో ఉందని వెల్లడి

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది దశలో ఉందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌లను) కచ్చితంగా పాటిస్తూ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) త్వరలోనే తన తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మిగతా 2లో

# ప్రపంచానికి ఊరట

అధికారికంగా అమలులోకి రావడానికి ముందు తీసుకోవాల్సిన సాంకేతిక పరమైన చర్యలు, క్షేత్రస్థాయి ఏర్పాట్లను పర్యవేక్షించడానికి అంతర్జాతీయ మధ్యవర్తుల బృందం ఈ వారంలో వరుసగా పలు ముందస్తు తనిఖీ సమావేశాలను నిర్వహించనుంది.

**ధ్రువీకరించిన ఇరాన్..** అటు ఇరాన్ కూడా అమెరికాతో శాంతి ఒప్పందం కుదిరిన విషయాన్ని ధ్రువీకరించింది. ఇరాన్ లీగల్ అండ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే అమెరికా తన హామీలను అమలు చేసిన తర్వాతే 60 రోజుల తుది చర్చల ప్రక్రియలో పాల్గొంటామని స్పష్టం చేశారు. శుక్రవారం అధికారికంగా అవగాహన ఒప్పందం (మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్)పై సంతకాలు జరగనున్నాయి. అనంతరం ఒప్పందానికి సంబంధించిన పూర్తి పాఠ్యాన్ని బహిరంగపరుస్తామని ఘరీబాబాది తెలిపారు.

**షెహబాజ్ షరీఫ్ ఏమన్నారంటే..** పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ కూడా ఈ ఒప్పందాన్ని ధృవీకరిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరు దేశాల మధ్య తీవ్రమైన, సుదీర్ఘమైన చర్చల తర్వాతే ఈ శాంతి ఒప్పందం సాధ్యపడిందని ఆయన వెల్లడించారు. ఈ ఒప్పందంలో భాగంగా అమెరికా, ఇరాన్ దేశాలు లెబనాన్‌తో సహా అన్ని ఫ్రంట్‌లలో తక్షణమే, శాశ్వతంగా సైనిక కార్యకలాపాలను, దాడులను నిలిపివేయడానికి అంగీకరించాయని ఆయన పేర్కొన్నారు. "తీవ్రమైన చర్చల ఫలితంగా, అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని ప్రకటించడానికి మేము ఎంతో సంతోషిస్తున్నాము. ఈ సుదీర్ఘ ఘర్షణకు దౌత్యపరమైన, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడంలో అద్భుతమైన నిబద్ధతను ప్రదర్శించిన అమెరికా, ఇరాన్ నాయకత్వాలకు ధన్యవాదాలు. అలాగే ఈ క్లిష్టమైన మధ్యవర్తిత్వంలో మాకు సహకరించిన ఖతార్,సౌదీ అరేబియా, తుర్కియే దేశాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు." అని షెహబాజ్ షరీఫ్ తెలిపారు.

**ఒప్పందంలోని కీలక అంశాలు ఇవే..** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నూతన ఒప్పందం పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతిని, ప్రాంతీయ భద్రతను నెలకొల్పేందుకు దోహదపడుతుంది. ఈ ఒప్పందంలో ప్రధానంగా ఇరాన్ అణు కార్యక్రమంపై కఠినమైన ఆంక్షలు విధించారు. ఈ ఒప్పందం ఇరాన్ భవిష్యత్తులో ఎలాంటి అణ్వాయుధాలను తయారు చేయకుండా ఈ ఒప్పందం పూర్తిగా అడ్డుకుంటుంది. ఇరాన్ అణు పరిశోధనా కేంద్రాలు, ప్లాంట్లపై అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిఘా బలోపేతం కానుంది. ఇరాన్ వద్ద ఉన్న ప్రమాదకరమైన అణు పదార్థాల తొలగింపు, ప్లాంట్ల నిరంతర తనిఖీలపై కఠినమైన నిబంధనలు అమల్లో ఉంటాయి.

# కిషన్‌రెడ్డి వల్లే మెట్రో సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బందులు : సీఎం రేవంత్‌రెడ్డి

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే ఆలోచనతో గతంలో దేశంలోనే కీలకమైన హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం గురించి చర్చ జరిగిందని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ.22 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందుగా ఉన్నాయని పేర్కొన్నారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని, ప్రతి ఏడాది రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఎల్‌అండ్‌టీ ఒప్పుకోలేదని వివరించారు.

**ఎలాంటి గ్యారెంటీ లేకుండా అప్పుగా ఇచ్చారు :** రూ.30 వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తులను రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో నిర్మాణానికి కిలోమీటర్‌కు రూ.350 కోట్లు ఖర్చు అవుతుందని, ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు భాగస్వాములుగా ఉన్నారని, తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్‌కు రూ.లక్షా 52 వేల కోట్లు అప్పుగా ఇచ్చారని, గతంలో కేసీఆర్‌కు ఆర్ఈసీ రూ.1.61 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిందని, ఎలాంటి గ్యారెంటీ లేకుండా రూ.3.15 లక్షల కోట్లు అప్పుగా ఇచ్చారని తెలిపారు.

**కిషన్‌రెడ్డి వల్లే మెట్రోకు ఇబ్బందులు :** ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి 4 శాతం వడ్డీకి రూ.13,600 కోట్ల రుణం ఇప్పించామని సీఎ తెలిపారు. బ్యాంకుల అప్పులకు రేవంత్ రెడ్డికి తేలికగా పనిచేస్తే తెలంగాణలో బీజేపీకి ఇబ్బందులు వస్తాయని కిషన్‌రెడ్డియయ ఖట్టర్, అశ్వినీకి చెప్పారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఖట్టర్, అశ్వినీకి చెప్పాకే సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.

**కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు :** గతంలో కిషన్‌రెడ్డిని కేసీఆర్ ఏమని తిట్టారో ప్రజలందరికీ తెలుసునని సీఎం తెలిపారు. ఐఆర్ ఎఫ్‌సీ నుంచి రుణ నిధులు ఇంకా ఎందుకు మంజూరు కాలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చినా కూడా లోన్ డబ్బు ట్రాన్స్‌ఫర్ కాలేదని, ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్‌లో ఉన్నది కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా? అని నిలదీశారు. కిషన్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్ కలిసి మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారని విమర్శించారు.

**కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేద్దామా? :** మెట్రో బదిలీని చాలా కష్టపడి ఒక కొలిక్కి తీసుకువచ్చామన్న రేవంత్ రెడ్డి.. ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా వాడుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. మరి మెట్రో విస్తరణకు మాత్రం కేంద్రం ఎందుకు సహకరించట్లేదని నిలదీశారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు కేంద్రం వద్దే ఆగి ఉందని విమర్శించారు. ఇటీవల అన్ని రాష్ట్రాలకు అనుమతి ఇచ్చి హైదరాబాద్‌కు ఆపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోకు అనుమతి ఇచ్చి హైదరాబాద్‌ను ఆపారని తెలిపారు. తెలంగాణపై కేంద్రం తీవ్రమైన వివక్ష కొనసాగిస్తోందని మండిపడ్డారు. మెట్రో అనుమతుల కోసం కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేద్దామా? అని అడిగారు. కిషన్‌రెడ్డి వెనుక ఎవరున్నారో తాను నేరుగా చెప్పట్లేదని అన్నారు. కిషన్‌రెడ్డి కేబినెట్ మంత్రి కాబట్టి ఆయనకే ఎక్కువ బాధ్యత ఉందని హితవు పలికారు.

**రాజీనామా చేస్తే మేము కూడా చేస్తాం :** బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ప్రధాని మోదీ రాజీనామా చేస్తారా? సీఎం నిలదీశారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని, ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ అన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్ ప్రకటించారని, ఇంకా సాకారం కాలేదని తెలిపారు. అన్నింటికి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే తాము కూడా చేస్తామని ప్రకటించారు. "ఫేస్-1 మెట్రోను మేము కొనుగోలు చేసుకుంటున్నాం. మా డబ్బులే కట్టుకుంటున్నాం. మా గ్యారంటీనే ఇచ్చాం. మా కర్మ బాగలేక ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పోరేషన్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ దగ్గర అప్పుకు మొత్తం ఒప్పందాలు, సంతాకాలు చేసుకున్నాం. నిధుల విడుదలకు ఈరోజు చివరి రోజు. మరి ఈరోజు విడుదల చేస్తావా? చెయ్యవా? కిషన్‌రెడ్డి. 5 గంటల వరకు బ్యాంక్ ఉంటుంది. ఇది మొదటిది. రెండవది ఫేస్-2 కి 122 కిలోమీటర్లకు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం తీసుకుంటదా? తీసుకోదా? ఒకవేళ తీసుకోకపోతే మాకు ఎల్ఓసీ ఇవ్వండి. హెచ్ ఎమ్ఆర్ఎల్ నుంచి మేమే సేమ్ అదే ఐఆర్ఎఫ్ నుంచి సేమ్ లోన్ తెచ్చుకుని సేమ్ మెట్రో విస్తరించుకుని ప్రజలకు మెట్రోను అంకితం చేస్తాం. ఇంతకుమించి నాకు నీకు గట్టు పంచాయితీ ఏ పంచాయితీ లేదు. మీ పట్ల నాకు గౌరవం ఉంది" రేవంత్ రెడ్డి, సీఎం

# భారత్, స్లోవేకియా బంధాలకు కొత్త అధ్యాయం

భారత్, స్లోవేకియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెట్టాయి. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలను "సమగ్ర భాగస్వామ్యం" (కాంప్రెహెన్సివ్ పార్ట్‌నర్‌షిప్) స్థాయికి పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావాలో ఆ దేశ ప్రధాని రాబర్ట్ ఫికోతో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ చారిత్రక సందర్భంలో తీసుకున్న నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉన్న పరస్పర విశ్వాసం, ఉమ్మడి ప్రాధాన్యతలు, భవిష్యత్ దార్శనికతకు ప్రతీకగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు. "స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో అనుభవజ్ఞుడైన నాయకుడు. భారతదేశానికి నిజమైన మిత్రుడు. ఆయన స్నేహభావం, నిబద్ధత వల్లే రెండు దేశాల సంబంధాలు కొత్త ఎత్తులకు చేరుకున్నాయి" అని మోదీ కొనియాడారు.

**కార్మిక వలసలపై అవగాహన ఒప్పందం..** భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని సాధ్యమైనంత త్వరగా అమలు చేసే దిశగా కలిసి పనిచేస్తామని ప్రధాని స్పష్టం చేశారు. ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో స్లోవేకియా అందించిన సహకారానికి గాను ప్రధాని ఫికోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు కుదిరిన వాణిజ్య ఒప్పందాల్లో ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా నిలుస్తుందని స్లోవేకియా ప్రధాని అభిప్రాయపడ్డారు. రక్షణ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ రెండు దేశాలు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఖరారు చేసినట్లు మోదీ వెల్లడించారు. అలాగే కార్మిక వలసలు, నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణుల రాకపోకలను సులభతరం చేసేలా కార్మిక వలసలపై అవగాహన ఒప్పందాన్ని ప్రకటించారు. త్వరలోనే సామాజిక భద్రతకు సంబంధించిన మరో ఒప్పందాన్ని కూడా ఖరారు చేయనున్నట్లు చెప్పారు.

**మోదీని ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నా!..** భారత్, స్లోవేకియా మధ్య సంస్కృతిక బంధాలు కూడా బలంగా ఉన్నాయని ప్రధాని గుర్తు చేశారు. భారత ఉపనిషత్తులు స్లోవేక్ భాషలోకి అనువాదం కావడం రెండు దేశాల సాంస్కృతిక సాన్నిహిత్యానికి నిదర్శనమన్నారు. స్లోవేకియాలో నివసిస్తున్న భారతీయులు అక్కడి ఆర్థిక వ్యవస్థ, సమాజ అభివృద్ధికి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. మరోవైపు, భారతదేశం సాధిస్తున్న అభివృద్ధిపై స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశానికి, ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న మోదీని ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగాలన్న భారత లక్ష్యం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

స్లోవేకియా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి బ్రాటిస్లావాలో ఘన స్వాగతం లభించింది. గార్డ్ ఆఫ్ ఆనర్‌తో పాటు సంప్రదాయ బ్రెడ్ అండ్ సాల్ట్ ఆతిథ్యంతో స్వాగతించారు. బ్రాటిస్లావా కోటలో ప్రధాని ఫికోతో సమావేశమైన మోదీ, కళా ప్రదర్శనను కూడా సందర్శించారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ తదితరులు భారత ప్రతినిధి బృందంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ స్లోవేకియా పర్యటన భారత్-స్లోవేకియా సంబంధాలకు కొత్త దిశానిర్దేశం చేయడమే కాకుండా, యూరప్‌తో భారత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే కీలక ఘట్టంగా నిలిచింది.

# అమెరికా, ఇరాన్ శాంతి డీల్‌ను స్వాగతించిన ప్రపంచ దేశాలు

అమెరికా, ఇరాన్‌ల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని ప్రపంచ దేశాలు స్వాగతించాయి. పశ్చిమాసియాలో స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, ఆ ప్రాంతంలో నెలల తరబడి కొనసాగిన సంఘర్షణల వల్ల ఏర్పడిన ఆర్థిక ఒత్తిళ్లను తగ్గించడానికి ఈ ఒప్పందం ఒక కీలకమైన దౌత్య పురోగతి అని అభివర్ణించాయి. ఈ ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేసి, చర్చల ద్వారా శాశ్వత శాంతిని సాధించాలని అన్ని పక్షాలను కోరాయి. ఈ డీల్‌ను స్వాగతించిన దేశాల్లో ఖతార్, తుర్కియే, యూకే, జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాలు ఉన్నాయి.

**భవిష్యత్ చర్చలు సానుకూలంగా జరగాలి :** ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ ఈ శాంతి ఒప్పందాన్ని స్వాగతించారు. ఈ ఒప్పందాన్ని సులభతరం చేయడంలో ప్రాంతీయ, అంతర్జాతీయ శక్తులు పోషించిన పాత్రను ఆయన ప్రశంసించారు. భవిష్యత్ చర్చలు సానుకూల, నిర్మాణాత్మక స్ఫూర్తితో జరగాలని ఖతార్ ఎదురుచూస్తోందని తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. మరోవైపు, అమెరికా- ఇరాన్ శాంతి ఒప్పందంపై ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సైతం ప్రకటన విడుదల చేసింది. ప్రాంతీయంగా, అంతర్జాతీయంగా సుస్థిర శాంతిని పటిష్టం చేయడానికి, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి ఈ డీల్‌ను ఒక కీలకమైన ముందడుగుగా అభివర్ణించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించి, ఇరు పక్షాలను మధ్య ఒప్పందం కుదర్చడానికి సహాయపడినందుకు పాకిస్థాన్, ఇతర దేశాలను ప్రశంసించింది.

**'ఈ ప్రాంతంలో శాంతికి ఈ డీల్ కీలకం'..** పశ్చియాసియాలో శాంతి, ప్రశాంతతను నెలకొల్పడానికి ఈ ఒప్పందం ముఖ్యమైన పరిణామమని తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ తెలిపారు. యావత్ ప్రపంచం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ వార్త, మన ప్రాంతంలో శాశ్వత శాంతిపూర్వక వాతావరణం నెలకొనడానికి మార్గం సుగమం చేస్తుందని తాను భావిస్తున్నానని చెప్పారు. ఇరు దేశాల మధ్య దౌత్య ప్రయత్నాలకు మద్దతు ఇచ్చినందుకు పాక్, ఖతార్, సౌదీ అరేబియాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం.. రాష్ట్ర అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం కావాలి: సీఎం చంద్రబాబు

ఏపీలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నేడు సింగపూర్‌లోని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని, ఇక్కడి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని చంద్రబాబు కోరారు. భారతదేశానికి, సింగపూర్‌కు మధ్య ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను ఈ సందర్భంగా హై కమిషనర్ అంబులే ముఖ్యమంత్రికి వివరించారు. ఈ భేటీలో చంద్రబాబు మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. షిప్ బిల్డింగ్, సివిల్ ఏవియేషన్‌లో ఎంఆర్‌ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్హాల్) కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కూడా రాష్ట్రం అనుకూలంగా ఉందని వివరించారు. ఏపీలో 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారని, ప్రపంచ స్థాయి నాణ్యతతో హార్టికల్చర్ ఉత్పత్తులను పండిస్తున్నారని, వీటి ఎగుమతులకు మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగపూర్ టెక్నాలజీ రంగ అవసరాలు తీర్చగల నైపుణ్యం ఏపీ యువతకు ఉందని, రోబోటిక్స్, మెడికల్ డివైసెస్ రంగాల్లో సహకారం అందించాలని కోరారు.

**ప్రధాని మోదీ నాయకత్వంలో దూసుకెళ్తున్న భారత్..** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని చంద్రబాబు ప్రశంసించారు. పెట్టుబడులతోనే సంపద సృష్టి, ఉద్యోగ కల్పన సాధ్యమని, భారతదేశాన్ని నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని పనిచేస్తున్నారని కొనియాడారు. ఒకప్పుడు 'హిందూ గ్రోత్ రేట్' అంటూ 1-2 శాతం వృద్ధిని హేళన చేసేవారని, కానీ ఇప్పుడు ప్రధాని మోదీ విధానాలతో పరిస్థితి పూర్తిగా మారిందని అన్నారు. ఆయన చొరవతోనే కియా, ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వచ్చాయని గుర్తుచేశారు. అనంతరం సింగపూర్‌లోని స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, హై కమిషనర్ శిల్పక్ అంబులే కూడా పాల్గొన్నారు. భారత్ ఇప్పుడు నిద్రపోతున్న దేశం కాదని, సంస్కరణలతో దూసుకుపోతున్న అతిపెద్ద ఆర్థిక శక్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానంతో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని, భూ సమీకరణ ద్వారా అమరావతి వంటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. వెంచర్ కాపిటలిస్టులు రాష్ట్రంలోని స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం.. ఢిల్లీలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

- తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యమెందుకని ప్రశ్న
- రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచిందన్న పవన్ కల్యాణ్
- తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం జనసేన పనిచేస్తుందన్న పవన్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడుస్తున్నా, ఉద్యమ అమరవీరులను సముచితంగా గుర్తించి గౌరవించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో సుమారు 1,200 మంది ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "ప్రజలు ప్రాణత్యాగాలు చేసేంత గొప్ప నేల అది. అందుకే నాకు ఆ నేల పట్ల, అక్కడి ప్రజల పట్ల ఎంతో గౌరవం ఉంది. ఒక లక్ష్యం కోసం ఇంతమంది ఆత్మబలిదానాలు చేసుకుంటారా అనిపించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో అమరవీరులకు నివాళులర్పించేందుకు తాను వెళ్లాలని భావించగా, ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని ఈ సందర్భంగా ఆరోపించారు. యువతను బలిచేసి కొందరు నాయకులు తెలంగాణలో అధికార పీఠాన్ని అధిరోహించారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమ అసలు ఆకాంక్షల సాధన కోసం జనసేన నిరంతరం శ్రమిస్తుందని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ఉండి భవిష్యత్తు ప్రయోజనాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## బ్రిటన్ ప్రభుత్వం సంచలన నిర్ణయం... 16 ఏళ్ల లోపు వారికి 'నో సోషల్ మీడియా'

బ్రిటన్‌లో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్ మీడియాను ఉపయోగించకుండా నిషేధించాలని అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ ప్రపంచంలో పిల్లల మానసిక ఆరోగ్యాన్ని, భద్రతను కాపాడటంతో పాటు వారికి ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ప్రధాని కీర్ స్టార్మర్ సోమవారం ప్రకటించారు.డౌనింగ్ స్ట్రీట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ, "మన పిల్లలను విఫలం చేస్తున్న వ్యవస్థకు స్వస్తి పలికే సమయం ఆసన్నమైంది. ఈ నిర్ణయం ద్వారా పిల్లలకు వారి బాల్యాన్ని తిరిగి అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. టెక్ దిగ్గజాల ప్రభావం నుంచి చిన్నారులను రక్షిస్తూ, వారి సురక్షితమైన వాతావరణంలో ఎదిగేందుకు ఈ నిషేధం దోహదపడుతుందని ఆయన వివరించారు. ఇప్పటికే ఆస్ట్రేలియాలో అమలవుతున్న విధానం స్ఫూర్తితో ఈ నూతన పాలసీని తీసుకువస్తున్నారు. దీని ప్రకారం టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్, ఎక్స్ వంటి ప్రధాన ప్లాట్‌ఫామ్‌లపై 16 ఏళ్లలోపు వారికి ప్రవేశం ఉండదు. లైవ్ స్ట్రీమింగ్, అపరిచితులతో సంభాషించడం వంటి ఫీచర్లపై కూడా ఆంక్షలు అమలవుతాయి. ఈ నిర్ణయానికి ముందు ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో దాదాపు 90 శాతం మంది తల్లిదండ్రులు ఈ నిషేధానికి మద్దతు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని పలువురు స్వాగతిస్తున్నారు. చిన్నారుల రక్షణలో ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని ఎన్ఎస్‌పీసీసీ వంటి స్వచ్ఛంద సంస్థలు పేర్కొన్నాయి. ఆన్‌లైన్ కంటెంట్ కారణంగా తన కుమార్తెను కోల్పోయిన ఎస్తర్ ఘే అనే తల్లి, ఈ నిషేధం ఎందరో పిల్లల ప్రాణాలను కాపాడగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఈ చట్టం అమలు తీరుపై నిపుణులు కొన్ని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియాలో ఇటువంటి నిషేధం ఉన్నప్పటికీ, చాలామంది టీనేజర్లు వీపీఎన్ వంటి మార్గాల ద్వారా సోషల్ మీడియాను వినియోగిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ సవాళ్లను అంగీకరించిన ప్రధాని స్టార్మర్, సాంకేతిక అడ్డంకులను సాకుగా చూపి చర్యలు తీసుకోకుండా ఉండలేమని స్పష్టం చేశారు. కఠినమైన వయసు ధ్రువీకరణ వ్యవస్థలతో జులై నుంచి ఈ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## తుదిదశలో అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు నివేదిక కోసమే ఎదురుచూస్తున్నాం : కేంద్రమంత్రి రామ్మోహన్

ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ తుది నివేదిక కోసం తామంతా ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. "ఎయిర్ ఇండియా AI-171 విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది నివేదిక కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం. ఏఏఐబీ ఈ దర్యాప్తు ప్రక్రియను అనవసరంగా వేగవంతం చేయాలని అనుకోవడం లేదు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌ను) చాలా కచ్చితంగా పాటించాలనుకుంటోంది. ఇది అంతర్జాతీయ దర్యాప్తు విధానంలోని ఏ దశనూ విస్మరించట్లేదు. ఏఏఐబీ విమాన ప్రమాదం దర్యాప్తుపై చాలా క్షుణ్ణంగా దృష్టి సారిస్తోంది. అందుకే కాస్త సమయం తీసుకుంటోంది. అయితే ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనకు సంబంధించిన దర్యాప్తు చివరి దశలో ఉండడంతో ఇటీవలే ఏఏఐబీ ఒక ప్రకటన విడుదల చేసింది. దర్యాప్తును పూర్తి చేసి, త్వరలోనే మాకు తుది నివేదికను ఏఏఐబీ సమర్పించవచ్చు."

**విమాన దుర్ఘటనలో 260 మంది మృతి..** కాగా, గతేడాది జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియాAI-171 విమానం ప్రమాదానికి గురైంది. ఓ హాస్టల్ భవనంపై కుప్పకూలింది. ఈ ఘటనలో 229 మంది విమాన ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, 19 మంది విద్యార్థులు సహా మొత్తం 260 మంది మరణించారు. ఈ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్ పరిహారం ఇచ్చింది. ఈ ఘటనపై ఏఏఐబీ దర్యాప్తు చేస్తోంది.

**ప్రకటన రిలీజ్ చేసిన ఏఏఐబీ..** అయితే ఈ ఘటన జరిగి 2026 జూన్ 12 (శుక్రవారం) నాటికి ఏడాది పూర్తైంది. ఈ క్రమంలో అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తునకు సంబంధించి ఏఏఐబీ ఒక మధ్యంతర ప్రకటన రిలీజ్ చేసింది. ప్రమాదానికి అసలు కారణం తెలుసుకునేందుకు ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ భాగాలు, ఇతర ఆధారాలను విశ్లేషిస్తున్నామని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు దర్యాప్తులో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొంది. సేకరించిన సాక్ష్యాలు, పరిశీలన ఫలితాలను సమగ్రంగా, సమన్వయంతో విశ్లేషిస్తున్నట్లు తెలిపింది. గతేడాది కాలంగా దర్యాప్తు బృందం ప్రమాదానికి సంబంధించిన సాంకేతిక, నిర్వహణ, సంస్థాగత, మానవ కారకాలపై విస్తృతమైన పరిశీలన చేపట్టామని వివరించింది. సమగ్రమైన, స్వతంత్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తును నిర్వహించడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పింది. అంతర్జాతీయ సమీక్షలు, సంప్రదింపు ప్రక్రియలు పూర్తైన తర్వాత విమాన ప్రమాదంపై తుది నివేదిక విడుదల చేస్తామని పేర్కొంది.

**'దుర్ఘటనపై సమగ్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తున్నాం'..** "విమాన వ్యవస్థలు, ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ సంబంధిత భాగాలు, నిర్వహణ, కార్యకలాపాల రికార్డులు, అలాగే దర్యాప్తునకు సంబంధించిన ఇతర సాక్ష్యాల పరిశీలన, విశ్లేషణలో గణనీయమైన పురోగతి సాధించాం. సేకరించిన సాక్ష్యాధారాలు, వివిధ పరీక్షల ఫలితాలను ప్రస్తుతం సమగ్రంగా, ఏకీకృత పద్ధతిలో విశ్లేషిస్తున్నాం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటనపై సమగ్రమైన, స్వతంత్రమైన, నిష్పాక్షికమైన దర్యాప్తును నిర్వహించడానికి కట్టుబడి ఉన్నాం. అన్ని దర్యాప్తు కార్యకలాపాలు, ఐసీఏఓ (×జూూా) అనెక్స్ 13 కింద నిర్దేశించిన అవసరమైన అంతర్జాతీయ సమీక్ష, సంప్రదింపుల ప్రక్రియలు పూర్తైన తర్వాత తుది నివేదిక విడుదల చేస్తాం. విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన వారందరూ అనుభవిస్తున్న శాశ్వతమైన బాధను, నష్టాన్ని మేము అర్థం చేసుకోగలం" అని ఏఏఐబీ ప్రకటనలో తెలిపింది.

## దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది.. కానీ..: మంత్రి నిర్మలా సీతారామన్

- భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని తెలిపిన నిర్మలా సీతారామన్
- వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని, నిరంతర సంస్కరణలు అవసరమని స్పష్టీకరణ
- ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిక
- కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ చేరాలంటే బలమైన వ్యవస్థలు అవసరమని సూచన

భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026'లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. "మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి" అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. "పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదు. వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరి" అని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు.

**ఎల్ నినోపై హెచ్చరిక..**

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రి కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. "కొన్ని ప్రాంతాలు పొడిగా ఉండొచ్చు, మరికొన్ని చోట్ల అధిక వర్షాలు కురవొచ్చు. ఇది ఏడాది పొడవునా ఆందోళన కలిగించే అంశం. అయితే, ఈసారి ఎల్ నినో కారణంగా బలహీనమైన రుతుపవనాలకు మేం సిద్ధమవుతున్నాం" అని నిర్మల వివరించారు. కోవిడ్-19 మహమ్మారి అనంతర ప్రభావాలు ఇంకా ప్రణాళికలను ప్రభావితం చేస్తున్నప్పటికీ, పెద్ద అంతరాయాలు ఏవీ ఊహించడం లేదని ఆమె తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.

# ఆర్జీకే సమస్యలపై కొలన్ హన్మంత్ రెడ్డి పాదయాత్ర





కుత్బుల్లాపూర్, జూన్ 14 (సమస్త ప్రక్షాళననం):కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో ప్రధానంగా ఉన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, మహిళా భవనం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచె ఏర్పాటు, చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముఖ్యమంత్రితో చర్చించి కాలనీలో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని అన్నారు. కాలనీలోని సమస్యలను నేరుగా లేదా ఫోన్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గడ్డిమీద భరత్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఎన్. గణేష్, సీనియర్ నాయకులు వి. కృష్ణ గౌడ్, రషీద్ భాయ్, శ్రీ వెంకటేశ్వర టెంపుల్ చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కే. చెన్నయ్య, పిల్లి ఆంజనేయులు, రాజీవ్ గృహకల్ప కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పారిశర్ల లక్ష్మణరావు, జనరల్ సెక్రటరీ యువరాజ్ తదితర నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న డి ఏ , పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి.




**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి హనుమంతరావు పిలుపు**

సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్

సంగారెడ్డి, జూన్ 14:రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ రోజు జిల్లా కేంద్రంలోని మాధవ సదన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కరువు భత్యం (ఙూ) బకాయిలను విడుదల చేయడంతో పాటు, నూతన వేతన సవరణ సంఘం (ౡ=జ) నివేదికను వెంటనే తెప్పించుకొని 51% శాతం ఫిట్మెంట్ తో ౡ=జ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

సీపీఎస్ (ఙూూ) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఞూూ)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగి జీవితాంతం సేవలందించిన సిబ్బందికి సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

కేజీబీవీ (ఖ+దీఎ), మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఎదుర్కొంటున్న వేతన, సర్వీస్ నిబంధనలు, ఉద్యోగ భద్రత, పదోన్నతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీరు విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నప్పటికీ అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే గురుకుల విద్యాసంస్థల్లో అమలవుతున్న సమయ సారిణి (టైమ్ టేబుల్) కారణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులపై అధిక ఒత్తిడి పడుతోందని, విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సమయ సారిణిని సవరించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం, బదిలీలు మరియు పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించడం, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం, విద్యారంగ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టేందుకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తాత్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర కోశాధికారి భాస్కర్ దేశ్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర సేవా విభాగ్ కో కన్వీనర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కో కన్వీనర్ విజయ్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ నరసింహులు, జిల్లా కోశాధికారి తుక్కప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల బాధ్యులు మరియు తపస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించాలని అధికారులకు వినతి.



## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి.

సమస్త పక్షాళనం/ కుత్బుల్లాపూర్ 15:జూన్ జీడిమెట్ల 132వ డివిజన్‌లోని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి నేతృత్వంలో స్థానిక నాయకులు ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్‌ను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌వాసులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు:

డివిజన్‌లోని ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి, ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని కోరారు.

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు కాలనీల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని కోరారు.

కాలనీల్లోని చీకటి ప్రాంతాలను గుర్తించి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, అలాగే అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ సహాయం కోసం గోదావరి హోమ్స్ వార్డ్ కార్యాలయంలో జిహెచ్ఎంసి సిబ్బందిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్ పార్క్ మహానగర్ కాలనీ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, తద్వారా యువత, మహిళలు మరియు వృద్ధులు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లగౌడ్, మహానగర్ కాలనీ అధ్యక్షులు కుమార్, రాంచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కరువు... వైద్యులు కరువు

**సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బీపీ, షుగర్ చెకప్ చేయించుకుందామని వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గారికి కనిపించని వైద్యులు...**

**రోగుల ఆవేదన చూసి ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే**








సమస్త ప్రక్షాళనం : నారాయణ ఖేడ్ సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అయితే నేడు అదే ఆసుపత్రి వైద్యులు లేక, సరైన వైద్యం అందక, రోగులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితికి చేరుకోవడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు అన్నారు.ఒక కార్యక్రమానికి వెళ్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవడానికి వెళ్లిన భూపాల్ రెడ్డి గారు అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్వయంగా గమనించారు. ఆసుపత్రికి వచ్చిన ప్రజలు “డాక్టర్లు లేరు... ఎవరిని అడిగినా సరైన సమాధానం లేదు... చికిత్స కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది” అంటూ తమ ఆవేదనను మాజీ ఎమ్మెల్యే గారికి వివరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ...“గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేశాం. కానీ నేడు అదే ఆసుపత్రి వైద్యులు లేక, వైద్యం లేక విలవిలలాడుతోంది. ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే డాక్టర్లు కనిపించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.”“వైద్య ఆరోగ్య శాఖకు మంత్రి కూడా ఈ జిల్లాకు చెందిన వారే... తాము డాక్టరమని చెప్పుకునే ప్రజాప్రతినిధులు కూడా ఈ నియోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహిస్తున్నా, సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న దయనీయ పరిస్థితిని పట్టించుకోకపోవడం బాధాకరం. ప్రజలకు అందాల్సిన వైద్య సేవలు అందకపోతే వారి హామీలు, మాటలు ఏ ప్రయోజనం?” అని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏ ప్రభుత్వానికీ తగదని, వెంటనే పూర్తి స్థాయి వైద్యులను నియమించి, అవసరమైన సిబ్బంది, మందులు, వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే నిర్లక్ష్యాన్ని వెంటనే సరిదిద్దకపోతే ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు హెచ్చరించారు.

## చదువుల పండుగకు శ్రీకారం చుట్టిన నస్తీపూర్ ప్రాథమిక పాఠశాల



సమస్త ప్రక్షాళనం/హత్నూర నూతన విద్యాసంవత్సరం 2026--27 ప్రారంభం సందర్భంగా ప్రాథమిక పాఠశాల, నస్తీపూర్‌లో విద్యార్థులకు ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పూలతో, మిఠాయిలతో ఆహ్వానం పలికి విద్యా సంవత్సరాన్ని ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకనాథం మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ పాఠశాలల లక్ష్యమని, నైపుణ్యాధారిత విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య , ఉపాధ్యాయులు నరేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు , విద్యా వాలంటీర్ ప్రవళిక , విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగోలో కొనసాగుతున్న ఎబోలా విజృంభణ..
# 782 కేసులు, 181 మంది మృతి!



ఆఫ్రికా దేశమైన కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళనకర స్థాయికి చేరుకుంది. దేశంలో ఇప్పటివరకు నిర్ధారిత ఎబోలా కేసుల సంఖ్య 782కు పెరిగింది. 181 మంది ప్రాణాలు కోల్పోయారని కాంగో ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని ఆదివారం (జూన్ 14) సాయంత్రం సోషల్ మీడియా వేదిక ఃలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. మరో 56 మంది రోగులు పూర్తిగా కోలుకున్నట్లు అధికారులు తెలిపారు.ఆఫ్రికా దేశమైన కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళనకర స్థాయికి చేరుకుంది. దేశంలో ఇప్పటివరకు నిర్ధారిత ఎబోలా కేసుల సంఖ్య 782కు పెరిగింది. 181 మంది ప్రాణాలు కోల్పోయారని కాంగో ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని ఆదివారం (జూన్ 14) సాయంత్రం సోషల్ మీడియా వేదిక ఃలో విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. మరో 56 మంది రోగులు పూర్తిగా కోలుకున్నట్లు అధికారులు తెలిపారు.అయితే, వాస్తవ కేసుల సంఖ్య అధికారిక లెక్కల కంటే ఎక్కువగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఎబోలా వ్యాప్తి ప్రారంభమైనట్లు అనుమానించిన కొన్ని వారాల తరువాతే, మే 15న మొదటి కేసు అధికారికంగా నిర్ధారణ కావడం దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. అదేవిధంగా, వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా ఉన్న వారిని గుర్తించే కాంటాక్ట్ ట్రేసింగ్ ప్రక్రియ కూడా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. గత వారంతో పోలిస్తే కాంటాక్ట్ ట్రేసింగ్ కవరేజ్ 56 శాతానికి పడిపోవడం అధికారులను మరింత కలవరపెడుతోంది.ఈసారి ఎబోలా వ్యాప్తికి కారణమైన వైరస్ 'బుండిబుగ్యో' రకం. గతంలో కాంగోలో నమోదైన చాలా ఎబోలా వ్యాప్తులకు కారణమైన 'జైర్ వైరస్'తో పోలిస్తే, దీనికి ప్రస్తుతం ఆమోదిత టీకా, ప్రత్యేక చికిత్స అందుబాటులో లేదు. ప్రస్తుతం ఈ వ్యాప్తిలో మరణాల రేటు 23 శాతంగా నమోదైంది. ఈ కేసుల్లో 90 శాతానికి పైగా కాంగో తూర్పు ప్రాంతంలోని ఇటూరి ప్రావిన్స్‌లోనే నమోదయ్యాయి. ఉత్తర కివు, దక్షిణ కివు ప్రావిన్సులకు కూడా వైరస్ వ్యాపించింది. అంతేకాకుండా సరిహద్దు దాటి ఉగాండాలోనూ కొన్ని కేసులు నమోదవడం అంతర్జాతీయ ఆందోళనకు దారితీసింది.ఇటూరి ప్రాంతంలో కొనసాగుతున్న సాయుధ ఘర్షణలు, నిరాశ్రయుల వలసలు, దట్టమైన అడవులు, అధ్వాన్నమైన రవాణా సదుపాయాలు వైరస్ నియంత్రణ చర్యలకు పెద్ద అడ్డంకిగా మారాయి. వేలాది మంది గనుల కార్మికులు తరచూ ప్రాంతాలు మారుతూ ఉండటంతో వారి కదలికలను గుర్తించడం కూడా కష్టమవుతోంది. మరోవైపు, ఆరోగ్య సిబ్బందిపై దాడులు, స్థానిక ప్రజల్లో ఉన్న అపోహలు, భద్రతా సమస్యలు వ్యాప్తిని అరికట్టే ప్రయత్నాలను మరింత సంక్లిష్టంగా మారుస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థతో పాటు అంతర్జాతీయ సంస్థలు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తూ, వైరస్ మరింత విస్తరించకుండా చర్యలు చేపడుతున్నాయి.

# రామ మందిరం చుట్టూ కొత్త వివాదం.. విరాళాలపై
# ఆరోపణల కలకలం.. రంగంలోకి సుప్రీంకోర్టు !



రామ మందిరం చుట్టూ కొత్త వివాదం.. విరాళాలపై ఆరోపణల కలకలం.. రంగంలోకి సుప్రీంకోర్టు !
అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయానికి వచ్చిన విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారం తాజాగా సుప్రీంకోర్టు దృష్టికి చేరడంతో పాటు రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. విరాళాల వినియోగంపై పారదర్శక దర్యాప్తు జరపాలని కోరుతూ న్యాయవాది అనూప్ అవస్థి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ముందు విజ్ఞప్తి చేశారు.అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ఆలయానికి వచ్చిన విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారం తాజాగా సుప్రీంకోర్టు దృష్టికి చేరడంతో పాటు రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. విరాళాల వినియోగంపై పారదర్శక దర్యాప్తు జరపాలని కోరుతూ న్యాయవాది అనూప్ అవస్థి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ముందు విజ్ఞప్తి చేశారు.ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి, సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన కోరారు. ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, అనంతరం న్యాయస్థాన పర్యవేక్షణలో విచారణ జరపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, కోర్టులో కేసులను మౌఖికంగా ప్రస్తావించకుండా లిఖితపూర్వకంగా వినతులు సమర్పించాలని సీజేఐ సూర్యకాంత్ న్యాయవాదులకు సూచించారు. సంబంధిత అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా, ఈ వివాదంపై ఇప్పటికే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వేగంగా స్పందించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు ముగ్గురు సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం (ూ×ు)ను ఏర్పాటు చేసింది. శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఆలయంలోని విరాళాల పెట్టెల నిర్వహణకు సంబంధించిన ఆరోపణలపై ఈ బృందం సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

ఈ ూ×ులో లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్, ఐజీ కిరణ్ ఎస్., ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి నీల్ రతన్ సభ్యులుగా ఉన్నారు. సోషల్ మీడియాలో విరాళాల పెట్టెలకు సంబంధించి ప్రచారంలో ఉన్న ఆరోపణలు, వదంతులను తీవ్రంగా పరిగణించి నిష్పక్షపాత విచారణ జరపాలని ట్రస్ట్ ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారులు తెలిపారు.

మరోవైపు, ఈ వివాదంపై రాజకీయ విమర్శలు ముదురుతున్నాయి. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ రామ మందిరానికి వచ్చిన విరాళాల దుర్వినియోగంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. శ్రీరామునికి అంకితమైన పవిత్ర కార్యానికి ప్రజలు ఇచ్చిన విరాళాల విషయంలో ఎలాంటి అనుమానాలున్నా వాటిని అత్యంత తీవ్రంగా పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. అయితే, ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ ఈ ఆరోపణలను ఖండిస్తూ, రామ మందిరం ప్రతిష్ఠను దెబ్బతీసేలా అఖిలేష్ యాదవ్ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో రామ మందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తన బాధ్యత నిర్మాణ పనుల పర్యవేక్షణకే పరిమితమని, విరాళాల నిర్వహణ లేదా ఆర్థిక వ్యవహారాలపై వ్యాఖ్యానించబోనని స్పష్టం చేశారు. కాగా, సుప్రీంకోర్టు స్పందన, ూ×ు దర్యాప్తు నివేదికల తర్వాత ఈ వివాదంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ, న్యాయ వర్గాలు భావిస్తున్నాయి.

## కసిత్ భారత్‌లో నారీ శక్తి పాత్ర ఎంతో కీలకం- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్



భోపాల్‌లో నిర్వహించిన ఆత్మనిర్భర్ మహిళా సమ్మాన్ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంసమృద్ధి సాధించిన మహిళా శక్తులతో ముచ్చటించి, వారు సాధిస్తున్న విజయాలను అభినందించారు. దేశ ప్రగతిలో నారీ శక్తి పాత్ర ఎంతో కీలకమని, ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఐభోపాల్‌లో జరిగిన ఆత్మనిర్భర్ మహిళా సమ్మాన్ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొని, స్వయంసమృద్ధి సాధించిన మహిళలతో ముచ్చటించారు. వారు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించిన ఆయన.. మహిళల శ్రమను, ప్రతిభను, ఆత్మవిశ్వాసాన్ని అభినందించారు. ప్రస్తుతం దేశంలోని నారీ శక్తి సరికొత్త ఆవిష్కరణలు, స్వయంసమృద్ధితో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటోందని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలను అన్ని రంగాల్లో సమర్థులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా 'లఖ్‌పతి దీదీల' గురించి ప్రస్తావిస్తూ.. వారు స్వయం ఉపాధితో పాటు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల రంగాల్లో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.
నైపుణ్యాభివృద్ధి -- పర్యావరణ పరిరక్షణ
మహిళలు ఉన్నత విద్య, పీహెచ్‌డీ, ఐటీఐ వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా తమ భవిష్యత్తుకు కొత్త బాటలు వేసుకుంటున్నారని ఆయన చెప్పారు. దేవాలయాల నుంచి వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం చేస్తూ సరికొత్త ఉత్పత్తులను తయారు చేయడాన్ని.. పరిశుభ్రతకు, సృజనాత్మకతకు, స్వయంసమృద్ధికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా ఆయన అభివర్ణించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ 'గోబర్ధన్ యోజన'ను ప్రస్తావిస్తూ.. వ్యర్థాలను ఉపయోగకరమైన వనరులుగా మార్చడం ద్వారా ఇలాంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు, స్వయంసమృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు.
విద్యా రంగంలో కొత్త అవకాశాలు
ఃహిళలకు విద్య, నైపుణ్య రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ఇగ్నో )తో కలిసి కొత్త ప్రయత్నాలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనితో పాటు, ఐఐఎం (××వీ) వంటి ప్రతిష్టాత్మక సంస్థలను కూడా ఇందులో భాగస్వామ్యం చేసే దిశగా అడుగులు వేస్తామని, తద్వారా మహిళలకు మెరుగైన అవకాశాలు, సరికొత్త వసతులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మాతృశక్తి క్రియాశీల భాగస్వామ్యంతోనే 'వికసిత భారత్' కల సాకారమవుతుంది. ఈ శక్తే దేశ ప్రగతికి, సమృద్ధికి ప్రధాన ఆధారం మని ఆయన అన్నారు. భోపాల్ నగరాన్ని స్వచ్ఛంగా, అందంగా, స్వయంసమృద్ధి నగరంగా తీర్చిదిద్దడంలో నారీ శక్తి పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. అలాగే పీఎన్‌జీ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, మెరుగైన జీవనశైలి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. భోపాల్‌లోని ప్రతి ఇల్లూ నారీ శక్తి స్వయంసమృద్ధికి, వారి విజయగాథకు సాక్షిగా నిలవాలన్నదే తమ ప్రయత్నమని ఆయన స్పష్టం చేశారు.

## వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

### -- టీఆర్ఎస్‌వీ నాగల్‌గిద్ద మండల అధ్యక్షుడు షేక్ సద్దాం



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ నాగల్‌గిద్ద, జూన్ 15: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా నిధులు ఇప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం ఆందోళనకరమని టీఆర్ఎస్‌వీ నాగల్‌గిద్ద మండల అధ్యక్షుడు షేక్ సద్దాం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం విత్తనాలు, ఎరువుల కొనుగోలు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
రైతు భరోసా నిధులు సకాలంలో అందకపోవడంతో సాగు పనులు ఆలస్యమవుతున్నాయని, రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి వెంటనే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వం, ఆ దిశగా ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలని సూచించారు.
వ్యవసాయ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతులను ఆదుకోవడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. రైతులు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. రైతు భరోసా నిధులు ఆలస్యం కావడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా నిధులను జమ చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని షేక్ సద్దాం కోరారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు

## వర్షాల దేవుడిగా పూజలు అందుకుంటున్న మహాభారత వీరుడు! కమ్రూ నాగ్ ఆలయంలోని రహస్యాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు




: హిమాలయాల మధ్య వెలసిన కమ్రూ నాగ్ ఆలయం వర్షాల దేవుడి క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. మహాభారత కాలం నాటి వీరుడితో ముడిపడిన ఈ ఆలయం, పవిత్ర సరస్సు, రహస్య నిధి కథలు, వర్షాల కోసం జరిగే ప్రత్యేక పూజలతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.
భారతదేశంలో ఎన్నో దేవాలయాలు తమ ప్రత్యేకతతో భక్తులను ఆకర్షిస్తుంటాయి. అయితే ప్రకృతి అందాలు, పౌరాణిక కథలు, స్థానిక విశ్వాసాలు ఒకేచోట కలిసిన అరుదైన క్షేత్రాలలో హిమాచల్ ప్రదేశ్‌లోని కమ్రూ నాగ్ ఆలయం ఒకటి. హిమాలయ పర్వత శ్రేణుల మధ్య కొలువై ఉన్న ఈ ఆలయాన్ని స్థానికులు "వర్షాల దేవుడి ఆలయం"గా భావిస్తారు. కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ దేవుడిని ప్రార్థిస్తే వర్షాలు కురుస్తాయని తరతరాలుగా విశ్వసిస్తున్నారు.
హిమాలయాల ఒడిలో దివ్యక్షేత్రం
హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో సముద్ర మట్టానికి సుమారు 3,300 మీటర్లకు పైగా ఎత్తులో కమ్రూ నాగ్ ఆలయం వెలసి ఉంది. చుట్టూ ఎత్తైన కొండలు, దట్టమైన దేవదారు వృక్షాలు, మంచు తాకిన శిఖరాలు ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఆలయానికి చేరుకోవాలంటే కొంత దూరం కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుంది. అందుకే భక్తులతో పాటు ట్రెక్కింగ్ ప్రేమికులు కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతారు.
కమ్రూ నాగ్ ఎవరు?
స్థానిక పురాణాల ప్రకారం కమ్రూ నాగ్ దేవుడు సాధారణ నాగదేవత కాదు. మహాభారత కాలంలో అపారమైన శక్తి కలిగిన ఒక యోధుడు తరువాత దైవ స్వరూపాన్ని పొందాడని కథనాలు చెబుతాయి. అతని తపస్సు, ధైర్యం, యుద్ధ నైపుణ్యాన్ని చూసి దైవ అనుగ్రహం లభించిందని, అనంతరం ప్రజల సంక్షేమం కోసం వర్షాలను నియంత్రించే శక్తిని పొందాడని విశ్వసిస్తారు. ఈ కారణంగానే హిమాచల్ ప్రాంత ప్రజలు కమ్రూ నాగ్‌ను వర్షాలకు అధిపతిగా, రైతుల రక్షకుడిగా పూజిస్తుంటారు. ఆయనను వర్షాలకు అధిపతిగా సాక్షాత్తు శ్రీకృష్ణుడే నియమించాడని ఇక్కడి కథనాలు చెబుతున్నాయి.
వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉన్న కొండ ప్రాంతాల్లో వర్షాలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. వర్షాలు ఆలస్యమైనా, తక్కువగా కురిసినా రైతులు కమ్రూ నాగ్ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దేవుని కృపతో సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని స్థానికుల నమ్మకం. ఈ విశ్వాసం కారణంగా కమ్రూ నాగ్ దేవుడికి ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు మొక్కులు చెల్లిస్తుంటారు.
రహస్యాలతో నిండిన పవిత్ర సరస్సు
ఆలయం పక్కనే ఉన్న కమ్రూ నాగ్ సరస్సు ఈ క్షేత్రానికి మరో ప్రత్యేక ఆకర్షణ. శతాబ్దాలుగా భక్తులు తమ కోరికలు నెరవేరాలని కోరుకుంటూ బంగారం, వెండి, నాణేలు, ఆభరణాలను ఈ సరస్సులో సమర్పిస్తూ వస్తున్నారు. స్థానిక కథనాల ప్రకారం సరస్సు అడుగున అపారమైన సంపద దాగి ఉందని చెబుతారు. అయితే అది దేవుని ఆస్తిగా భావించబడుతున్నందున ఎవరూ దానిని బయటకు తీయడానికి ప్రయత్నించరు. ఈ విశ్వాసమే సరస్సును మరింత రహస్యమయంగా మార్చింది.
వార్షిక జాతర ప్రత్యేక ఆకర్షణ
ప్రతి సంవత్సరం జూన్ నెలలో కమ్రూ నాగ్ ఆలయం వద్ద భారీ ఉత్సవాలు జరుగుతాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు హాజరవుతారు. సంప్రదాయ వాయిద్యాల నాదం, స్థానిక జానపద నృత్యాలు, దేవతా ఊరేగింపులు జాతరకు ప్రత్యేక శోభను తీసుకువస్తాయి. మేఘాలతో కప్పుకున్న కొండల మధ్య జరిగే ఈ ఉత్సవాలను చూసినవారు జీవితాంతం మర్చిపోలేని అనుభూతిగా వర్ణిస్తారు.
భక్తి, ప్రకృతి, సంస్కృతి కలిసిన క్షేత్రం
కమ్రూ నాగ్ ఆలయం కేవలం పూజలు చేసే ప్రదేశం మాత్రమే కాదు. ఇది హిమాచల్ ప్రాంత ప్రజల విశ్వాసాలకు, ప్రాచీన సంస్కృతికి, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక్కడికి వచ్చే భక్తులు ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు ప్రకృతి సోయగాలను కూడా ఆస్వాదిస్తారు. హిమాలయాల మధ్య దాగి ఉన్న ఈ పవిత్ర

# ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి




**-నారాయణ ,శ్రీ చైతన్య, కార్పోరేట్ , ప్రైవేట్ విద్య సంస్థలు లో ఫీజుల దోపిడీ పై చట్టం చేయాలి**

**-ప్రైవేట్ పాఠశాలలో నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు ,దుస్తుల వ్యాపారాన్ని నివారించాలి**

**-యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా DEO కార్యాలయం ముందు ధర్నా**

సమస్త ప్రక్షాళనం- సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా అధికారి డి ఈ ఓ( ఇజుూ) కార్యాలయం ముందు సోమవారం యుఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం 2009 ను సమగ్రంగా అమలు చేయాలని, ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయటాన్ని ఖండిస్తూ యు ఎ స్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో డి ఈ ఓ (ఇజుూ) సూపరిండెంట్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాయుఎస్ఎఫ్ఐరాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజు లు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని తక్షణమే ఈ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని,ఫీజు నియంత్రణ చట్టం చేయాలి. గుర్తింపు లేని విద్యాసంస్థలను తక్షణమే మూసివేయాలి. కమర్షియల్ భవనాలలో నడుపుతున్న పర్మిషన్ లేకుండా ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థలపై కేసు నమోదు చేయాలని అన్నారు నారాయణ, శ్రీ చైతన్య కార్పోరేట్, ప్రైవేట్ విద్య సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రెనివల్ ,పుస్తకాల పేరుతో, యూనిఫాంలో పేరుతో అనధికారికంగా అధిక భారాలు మోపుతూ ఫీజులు వసూలు చేస్తున్నారు అన్నారు ఇది విద్యాశాఖ అధికారులకు బహిర్గతంగా తెలిసిన ఈ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలని రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు దుస్తులు అమ్మకాలను తక్షణమే నిషేధించాలని అన్నారు. విద్య వ్యాపారం కాదు, జ్ఞానాన్ని పెంపొందించేది తప్ప వ్యాపారం కాదన్నారు. వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో విద్యార్థులు తల్లిదండ్రులతో డీఈఓ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తలారి సందీప్, ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, కమిటీ సభ్యుడు తులసి ,నందిని, వంశీ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో విధార్థుల నమోదు పెంచాలి











**మండల విద్యాధికారి శంకర్.**

**పాల్గొన్న సర్పంచ్ తులసీ సత్యనారాయణ**

సమస్త ప్రక్షాళనం- సదాశివపేట

వేసవి సెలవుల అనంతరం రాష్ట్ర వ్యాప్తం గా 2026-2027 విద్యా సంవత్సరం నకు సోమవారం నుండి పాఠశాలలు తెరుచుకున్నాయి.

సదాశివపేట మండలంలోని నిజాంపూర్ కాలనీ పాఠశాలను కొబ్బరి మరియు మామిడి తోరణాలతో అందంగా అలకరించారు.ఉపాధ్యాయులు గులాబీ పూలతో మరియు మిఠాయి లతో విద్యార్థులకు స్వాగతం పలికారు.పాఠశాల తెరిచిన మొదటి రోజునే విద్యార్థులకు సర్పంచ్ జోరీగల తులసి సత్యనారాయణ మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శంకర్ చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు,వర్క్ పుస్తకాలు మరియు నోట్ పుస్తకాలను అందించారు.విద్యార్థులకు అక్షయ పాత్ర భోజనాన్ని వడ్డించారు.

అనంతరం సర్పంచ్ మరియు మండల విద్యాధికారి శంకర్ కలసి పాఠశాల తరగతి గదులు,మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం,పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు.

అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం తొలిరోజునే పాఠశాలకు మరియు విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులు కల్పించి,ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించినందుకు మరియు గత సంవత్సరం లో పాఠశాలను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచినందుకు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను, అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందించిన మండల విద్యాధికారి శంకర్ ను,మరియు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు.

మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు కూడా బడి బాటలో పాల్గొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేసి ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే వసతులను ఉపయోగించుకోవాలని కోరారు.

అనంతరం ఉపాధ్యాయుల భోదనను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసి సత్యనారాయణ,మండల విద్యాధికారి శంకర్,ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,ఉపాధ్యాయులు నవనీత,హెల్పర్ సుగుణమ్మ, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశం విజయవంతం








జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఐ.ఏ.ఎస్. గారి అధ్యక్షతన జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం సోమవారం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సమావేశంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు డా. కె. సంజయ్ (ప్రత్యేక ఆహ్వానితులు), మరియు మెంబర్-కన్వీనర్ డా. ఎం.జి. కృష్ణమూర్తి (మెడికల్ సూపరింటెండెంట్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రస్తుత ఓపి (ౡా), ఐపి (ఞా) సేవలు మరియు శస్త్రచికిత్సల (ౘబతీస్త్రవతీఱవం) పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్ నిధుల ద్వారా ఆసుపత్రికి అవసరమైన నూతన ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించారు మరియు ఆసుపత్రిలో క్లినికల్ సేవలను మెరుగుపరచడంతో పాటు, రోగులతో సిబ్బంది కమ్యూనికేషన్ను పెంపొందించి మెరుగైన సేవలందించాలని సూచించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్పర్సన్, ప్రిన్సిపాల్ +వీజ జీుస్త్రఱుశ్రీ, ఐవీడఱూ, ఐజఱూ, జీుస్త్రఱుశ్రీ గార్లు, జూ =మీూ, బోధనా సిబ్బంది, వీరితో పాటు సామాజిక మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులుగా శ్రీమతి డి.సరోజ (జిల్లా మహిళా సమాఖ్య), టి.వి. సూర్యం (రోటరీ క్లబ్), మంచాల కృష్ణ (రెడ్ క్రాస్ సొసైటీ), శ్రీమతి యు.రజిత (ౘ౦+ సభ్యురాలు), కె.రవీందర్ (పెన్షనర్ల సంఘం) మరియు ఆసుపత్రి సిబ్బంది హాజరయారు.

## మెట్ పల్లి కోర్టు ఆవరణలో నితిన్ చారిటబుల్ ట్రస్ట్ సిమెంట్ బెంచీల వితరణ



మెట్ పల్లి కోర్టులో క్లయింట్ల వేయింటింగ్ కోసం ఏర్పాటు చేసిన నాలుగు సిమెంట్ బెంచీలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్లయింట్ల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకొని మీడియాషన్ కో ఆర్డినేటర్లు అయినా ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు విషయాన్ని నితిన్ చారిట్రబుల్ ట్రస్ట్ కి సమాచారం అందించగా, ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. రాణావేన సత్యనారాయణ వెంటనే స్పందించి బెంచీల్ని అందించినందుకు వారికి ధన్యవాదాలు చెప్పారు. క్లయింట్ల సౌకర్యర్థం బెంచీలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు గంద్ర ప్రవీణ్ రావు, పోలకొండ దయాకర్ వర్మ, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, వంగరి గంగరాజం, పులి నర్సయ్య, పుప్పాల లింబాద్రి, నేరెళ్ల శ్రీధర్, పడిగేల శ్రీనివాస్, మార్క వంశీ, గజేల్లి రాందాస్, అలాల శంకర్, కదారి యుగంధర్ తదితరులు ఉన్నారు.

## గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో



జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

### ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 71






ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 71 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ అధికారి ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో జగిత్యాల “ఖేలో ఇండియా” కు రెండు పతకాలు.





ఈ నెల 13, 14వ తేదిల్లో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-15 బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జగిత్యాల ఖేలో ఇండియ క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ ఉప్పుగూడ రైల్వే స్టేషన్ లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అండర్ 15 బాలురు, బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జగిత్యాల క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఇందులో జగిత్యాల బాక్సర్లు ఐదు పతకాలు దక్కించుకున్నారు. ఖేలో ఇండియా తరుపున పాల్గొన్న వారిలో బాలురు అండర్ -14లో 33-35 కేజీల విభాగంలో చింత గుణతేజ్ కాంస్య పతకం కైలాసం చేసుకోగా, బాలికల అండర్ 15 లో, 40-43 కేజీల విభాగంలో కట్ట వాసవి రజత పతాకం గెలుచుకున్నారని ఖేల్ ఇండియా కోచ్ నల్ల నవీన్ తెలిపారు. వీరితో పాటు నేహా నాగేశ్వరి రజతం, ఆర్యన్ కార్తికేయ దీక్షిత్ రావు లకు కాంస్య పతకాలు లభించాయని ఈ సందర్భంగా విజేతలకు పథకాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల డివైఎస్ఓ కోరుకంటి రవికుమార్, కోచ్ నవీన్ లు విజేతలను అభినందించారు.

## మరో అరుదైన అంతర్జాతీయ ప్రపంచ రికార్డుల పుస్తక గౌరవంతో నక్క రాజు




15:గత 12 వసంతాలుగా జగిత్యాల జిల్లాలో ప్రతి మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రాణదాత(జనని) వేదిక దాతల మరియు వివిధ ఆలయా కమిటీల సౌజన్యంతో ఇప్పటివరకు ఎనిమిదిసార్లు 24గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం (ఆచార సాంప్రదాయ సంగీత సమర్పణ) కార్యక్రమము నిర్వహిస్తున్నందుకు గాను స్ఫూర్తి అంతర్జాతీయ ప్రపంచరికార్డుల పుస్తకంలో బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క రాజు పేరును నామీకరించడంతో పాటు ప్రశంసపత్రాన్ని సోమవారం భాగ్యనగరం (హైదరాబాద్) నందు అందుకోవడం సంతోషంగా ఉందని తెలియజేశారు. తను నిర్వహించే గాన కచేరి బృహత్తర కార్యక్రమానికి నా వెనక ఉండి ముందుకు నడిచే విధంగా అన్నివిధాలుగా ప్రోత్సహిస్తున్న పెద్దలకు ఈసందర్భంగా రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రముఖ కవి రొడ్డ సురేంద్రకు ఆవంచ వారి పురస్కారం



:తెలుగు సాహిత్య రంగంలో తనదైన కవిత్వంతో గుర్తింపు పొందిన తిరుపతికి చెందిన ప్రముఖ కవి సురేంద్ర రొడ్డ గారిని కీ.శే. ఆవంచ సీతారామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా జూన్ 14వ తేది హైదరాబాద్ లోని అబిడ్స్ తెలంగాణా భవన్లో శ్రీ దేశపతి మండలి శాసన సభ్యులు, నిర్వాహకులు పదివేల రూపాయల నగదుతో ఘనంగా సన్మానించారు.

మానవీయ విలువలు, సామాజిక చైతన్యం, జీవన సత్యాలను ప్రతిబింబించే కవిత్వంతో సాహిత్యాభిమానుల ప్రశంసలు అందుకుంటున్న సురేంద్ర రొడ్డ రచించిన “నాన్న పచ్చి అబద్ధాలకోరు” కవితాసంపుటిని ఈ సందర్భంగా ఎంపిక చేశారు.

## జగిత్యాల జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యునిగా గిన్నెల శ్రీకాంత్ నియామకం

జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై అనూప్ రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో కోరుట్లకు చెందిన బీజేపీ నాయకుడు గిన్నెల శ్రీకాంత్ ను బీజేపీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కస్తూరి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ గిన్నెల శ్రీకాంత్ బీజేపీ సీనియర్ నాయకుడుగా పార్టీ బలోపేతనికి కృషి చేస్తూ కోరుట్ల పట్టణ బీజేపీ లో అత్యంత అక్టివ్ గా పార్టీకి సేవాలాందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈసందర్భంగా గిన్నెల శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జగిత్యాల జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యునిగా నా నియామకానికి సహకరించిన మన ఇందూరు పార్లమెంట్ సభ్యడు ధర్మపురి అర్వింద్ కు అలాగే జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు కు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై అనూప్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు



తెలుపుతూ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసన్, జిల్లా ఉపాధ్యక్షుడు తుక్కారం గౌడ్, రాష్ట్ర నాయకుడు ఏలేటి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు రుద్ర శ్రీనివాస్, జగిత్యాల జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్ కు మరియు బీజేపీ బీజేవైఎం నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల



బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్, గందే నవీన్, మాడవేణి నరేష్, కోరుట్ల మండల అధ్యక్షుడు అంబల్ల సుదర్శన్, సంకు నరేందర్, బోలిశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ప్రత్యేక కథనం..
















జగిత్యాల జిల్లా గత 99 రోజులుగా అభివృద్ధి, సంక్షేమం, ప్రజా చైతన్య కార్యక్రమాలకు వేదికగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి శాసనసభ నియోజకవర్గాల్లో విజయవంతంగా అమలై ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చింది.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనలు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో గ్రామ, మండల, మున్సిపల్, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, అధికారులు, స్వయం సహాయక సంఘాలు, రైతు సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను ప్రజా ఉద్యమంగా మార్చారు.

**రైతు సంక్షేమానికి పెద్ద పీట**

వ్యవసాయమే జగిత్యాల జిల్లా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఫలాలు 99 రోజుల కార్యక్రమంలో విస్తృతంగా ప్రజలకు చేరాయి.

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కలిపి 1,78,489 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.131 కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించారు. 275 రైతు బీమా క్లెయిమ్‌లను పరిష్కరించి రూ.13.01 కోట్ల ఆర్థిక సహాయాన్ని రైతు కుటుంబాలకు అందజేశారు.రైతు వారోత్సవాల్లో భాగంగా రైతు వేదికల్లో ఆధునిక వ్యవసాయం, సేంద్రియ సాగు, పంటల వైవిధ్యీకరణ, నీటి యాజమాన్యం, మట్టి పరీక్షలు, వ్యవసాయ యాంత్రీకరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**సంక్షేమ పథకాలతో లక్షలాది కుటుంబాలకు భరోసా**

జిల్లాలో 38,417 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి వేలాది కుటుంబాలకు ఆహార భద్రత కల్పించారు.మహాలక్ష్మి పథకం కింద 1,61,896 మంది మహిళలు అర్హులుగా గుర్తించబడ్డారు. 55,65,913 గ్యాస్ సిలిండర్లకు రూ.22.42 కోట్ల సబ్సిడీ అందించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 7,680 ఇళ్లకు అనుమతులు మంజూరు చేయగా, 6,370 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పటికే 1,146 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి.

గృహజ్యోతి పథకం కింద 1,71,437 కుటుంబాలకు రూ.147.49 కోట్ల ప్రయోజనం అందింది.

**యువత భవిష్యత్తుకు బలమైన పునాది**

నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (రూజం) ఏర్పాటుకు చర్యలు వేగవంతమయ్యాయి.జగిత్యాల ఏటీసీలో సీఎన్‌సీ లాథ్ మెషిన్ ఆపరేషన్, ప్రోగ్రామింగ్, ఆటోమేషన్, రోబోటిక్ వెల్డింగ్, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ, చాబ్‌శీ జూణ డిజైనింగ్ వంటి కోర్సులను ప్రారంభించి యువతకు ఆధునిక నైపుణ్యాలు అందిస్తున్నారు.

జిల్లాలో రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జగిత్యాలలో రూ.200 కోట్ల వ్యయంతో పాఠశాల పనులు పురోగతిలో ఉండగా, ధర్మపురిలో మరో పాఠశాలకు పరిపాలనా అనుమతులు లభించాయి.

**పరిశ్రమలు.. ఉపాధి అవకాశాలు**

జిల్లాలో 14 పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు నమోదయ్యాయి.

వాటి ద్వారా రూ.9.59 కోట్ల పెట్టుబడులు, 129మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన పొందాయి.గ్రామాలు, పట్టణాల్లో శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించి కాలువలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ప్లాస్టిక్ నిర్మూలన, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, కార్యాలయ నిర్వహణ, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు స్వయంగా శ్రమదానంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

**హరిత జగిత్యాల దిశగా**

పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా భారీ స్థాయిలో మొక్కలు నాటారు. నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 5ఖ రన్ కార్యక్రమాలు వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విశేష చైతన్యాన్ని తీసుకువచ్చాయి.

**మహిళా సాధికారతకు కొత్త బలం**

మహిళా సంక్షేమ వారోత్సవాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక స్వావలంబన, బ్యాంకు లింకేజీలు, సూక్ష్మ వ్యాపారాలు, డిజిటల్ లావాదేవీలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.



"సేఫ్ మదర్స్ డే" కార్యక్రమాల ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, పోషకాహార మార్గదర్శకాలు అందించారు.

ధర్మపురి నియోజకవర్గంలో అర్హత గల మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టారు.

**విద్య, యువత, సామాజిక చైతన్యానికి ప్రత్యేక కార్యక్రమాలు**

విద్యా వారోత్సవాల్లో సైన్స్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించారు.ధర్మపురి నియోజకవర్గంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ భద్రత, ఓటరు చైతన్యం, బాల్య వివాహాల నిరోధం, మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**99 రోజుల ప్రగతి... జగిత్యాల జిల్లాకు కొత్త గుర్తింపు**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గడప దాకా చేరాయి. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్యా వికాసం, యువత నైపుణ్యాభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం వంటి అనేక రంగాల్లో జిల్లా ముందడుగు వేసింది.

మంత్రి నుంచి గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్ వరకు, ప్రజా ప్రతినిధుల నుంచి సాధారణ ప్రజల వరకు, అధికారుల నుంచి స్వచ్ఛంద సంస్థల వరకు అందరి భాగస్వామ్యంతో సాగిన ఈ 99 రోజుల ప్రణాళిక జగిత్యాల జిల్లాలో ప్రజా భాగస్వామ్య పాలనకు చిరస్మరణీయ ఉదాహరణగా నిలిచింది.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలును వేగవంతం చేసిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజల, అధికారుల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. తెలంగాణను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కీలక పాత్ర పోషించిందని మంత్రి అన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. జగిత్యాల నియోజకవర్గంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా విస్తృత చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు సంక్షేమ పథకాలు, పేదలకు గృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జగిత్యాల జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, అవగాహన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాల సాధనకు కృషి చేశామని చెప్పారు.జిల్లాలో రైతు భరోసా, రైతు బీమా, మహాలక్ష్మి,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాల అమలులో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుందని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు



## ఘనంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్మరణ కార్యక్రమం

**బడుగు బలహీన వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని మల్యాల సతీష్ కుమార్ పిలుపు**





:జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతినిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మల్యాల సతీష్ కుమార్ మెట్రో ఉదయం అధినేత పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్యాల సతీష్ కుమార్ మెట్రో ఉదయం అధినేత మాట్లాడుతూ..దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు.అంబేద్కర్ త్యాగాలు, రాజ్యాంగ రూపాకల్పనలో అంబేద్కర్ పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు.సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ.. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు, మాల మహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సంపత్ కుమార్, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమళ్ళ ఆనంద్ ప్రవీణ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, సుంకరిపల్లి అశోక్, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, దమ్మ నర్సయ్య,న్యాయవాది రాగం రమేష్, దాసరి శ్రీనివాస్, దాసరి హరి,దాసరి రమేష్, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మెట్పల్లిలో తహసీల్దార్ సంతకం ఫోర్జరీ చేసిన కేసులో నలుగురు అరెస్ట్




మెట్‌పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ముద్రలతో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో రాజుల దేవి నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేష్, పాకాల రాకేష్‌లను మెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.మెట్ పల్లి పట్టణంలోని ఆరపేట వార్డు శివారులోని సర్వే నెం.191 భూమికి నకిలీ ఆబాది సర్టిఫికేట్ తయారు చేసి భూమి రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్ పరికరాలు, రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బెజ్జారపు మధుసూదన్, అంగారి శంకర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి సిఐ సురేష్ బాబు, ఎస్సై కిరణ్ లు హెచ్చరించారు.

## ఫ్రాన్స్‌లో ట్రంప్- మోదీ భేటీ! వైట్ హౌస్ అధికారిక ప్రకటన- అజెండా అదేనా?

భారత్- అమెరికా సంబంధాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా రోజుల తర్వాత భేటీ కానున్నారు. ఫ్రాన్స్‌లో జరిగే జీ7 సదస్సు సందర్భంగా ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. చివరిసారిగా 2025 ఫిబ్రవరిలో యూఎస్ పర్యటన నేపథ్యంలో ట్రంప్- మోదీ భేటీ అవగా ఈ సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఏం చర్చించుకుంటారా? అని అంతటా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతలు సహా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, ఇంధన భద్రత, హెచ్-1బీ వీసాలు వంటి పలు కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.ట్రంప్- మోదీ భేటీని వైట్ హౌస్ అధికారికంగా ధ్రువీకరించింది. జూన్ 17న ఫ్రాన్స్‌లోని జీ7 సదస్సు నేపథ్యంలోనే సైడ్‌లైన్స్‌లో ఇరువురు నేతల సమావేశం జరగనుందని అమెరికా సీనియర్ ఉన్నతాధికారి వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల పర్యటనకు బయల్దేరారు. భారత వ్యూహాత్మక ప్రణాళికల్లో ఫ్రాన్స్‌కు ప్రత్యేక స్థానం ఉందని మోదీ తన ప్రయాణానికి ముందు పేర్కొన్నారు. ‘

# పసికందు విక్రయ ఆరోపణలు కలకలం.. తల్లి అంగీకారంతో కేసులో కొత్త ట్విస్ట్



ఉమ్మడి మెదక్ జిల్లాలో మరో శిశు విక్రయ ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన మహిళ తన రెండు నెలల మగ శిశువును దత్తత ఇచ్చినట్లు చెబుతుండగా, డబ్బుల కోసం అక్రమంగా విక్రయించారనే అనుమానాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శిశు విక్రయానికి సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.ఉమ్మడి మెదక్ జిల్లాలో శిశు విక్రయాలు కలకలం రేపుతున్నాయి. మొన్నటికి మొన్న మెదక్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన ఘటన మరవక ముందే తాజాగా మరో ఘటన కలకలం రేపుతుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వెల్దుర్తి (మం) ఉప్పు లింగాపూర్ గ్రామంలో రెండు నెలల మగ శిశువును విక్రయించినట్లు వస్తున్న ఆరోపణలు స్థానికంగా సంచలనం సృష్టిస్తున్నాయి. గ్రామానికి చెందిన ఎరుకలి మమత అనే మహిళకు రెండు నెలల క్రితం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో మగ శిశువు జన్మించాడు. అయితే, ఆ పసికందును కుటుంబ సభ్యుల సహకారంతో విక్రయించారనే వార్త బయటకు రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.మమత భర్త గతంలోనే మరణించాడు.. గర్భవతిగా ఉన్న సమయంలో ఆమె పుట్టింటికి చేరింది. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల నడుమ ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. అయితే, పుట్టిన రెండు నెలలకే ఆ శిశువు ఇంట్లో లేకపోవడంతో స్థానికంగా అనుమానాలు వ్యక్తమయ్యాయి. బిడ్డను విక్రయించారనే ఆరోపణలు రావడంతో మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ అధికారులు అలర్ట్ అయ్యారు. విషయం తెలుసుకున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పోలీస్ అధికారులు ఉప్పు లింగాపూర్ గ్రామానికి చేరుకొని, బాధిత మహిళతో పాటు కుటుంబ సభ్యులను సుదీర్ఘంగా విచారించారు.

పోలీసుల ప్రాథమిక విచారణలో మమత అసలు విషయాన్ని అంగీకరించింది. తనకు అంత స్తోమత లేకపోవడం వల్లే బిడ్డను దత్తత ఇచ్చానని ఆమె అధికారుల ముందు పేర్కొన్నట్లు తెలుస్తోంది. కానీ, ఇది కేవలం దత్తత మాత్రమేనా? లేక దీని వెనుక పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధంగా కాకుండా, కొందరు వ్యక్తుల మధ్యవర్తిత్వంతో డబ్బుల కోసమే శిశువును విక్రయించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ దత్తత వెనుక ఎవరెవరు ఉన్నారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# రామాజీపేటలో నల్ల పోచమ్మకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..





రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో మాదిగ మహారాజులు తమ మొక్కులు నెరవేరిన సందర్భంగా బోనం సమర్పించి అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ దప్పుల వాయిద్యాల నడుమ భక్తులు ఆలయానికి చేరుకుని నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. గ్రామ శ్రేయస్సు, ప్రజల ఆయురారోగ్యాలు, సుభిక్షం కోసం అమ్మవారిని ప్రార్థించారు.

పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు బద్దినపెల్లి లింగం, మంథా నర్సయ్య, బొమ్మెన నర్సయ్య, బెక్కం ఉషయ్యతో పాటు బద్దినపెల్లి సంజీవ్, పాలెపు గణేష్, బెక్కం సుధాకర్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దప్పుల చప్పుళ్లతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మారుమోగింది.గ్రామ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# సుక్కూర్ బ్యారేజ్‌లో పడిపోయిన నీటిమట్టం- బలూచ్, సింధ్ ప్రావిన్స్‌ల్లో ప్రమాదకర పరిస్థితులు!



పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు పాకిస్థాన్‌ను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేస్తోంది. ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పించే దేశంతో సాధారణ సంబంధాలు కొనసాగబోవని స్పష్టం చేసిన భారత్, సింధూ జలాల విషయంలోనూ కఠిన వైఖరినే కొనసాగిస్తోంది. దీంతో పాకిస్థాన్‌లో ఇప్పటికే కనిపిస్తున్న నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతోందని అక్కడి మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ప్రధానంగా సింధ్, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లలో పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే సుక్కూర్ బ్యారేజ్ పరిధిలో నీటి మట్టాలు ప్రమాదకరంగా పడిపోయినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లోనే అతిపెద్ద నీటిపారుదల వ్యవస్థల్లో ఒకటైన ఈ బ్యారేజ్‌పై కోట్లాది మంది జీవనాధారం ఆధారపడి ఉంది. అయితే ప్రస్తుతం కాలువల్లో నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల ఆవేదన

సుక్కూర్ బ్యారేజ్1 పరిధిలోని ప్రధాన కాలువల్లో భారీగా నీటి కొరత నమోదైంది. దాదూ కెనాల్‌లో 82 శాతం, నార్త్ వెస్టర్న్ కెనాల్‌లో 64.1 శాతం, రైస్ కెనాల్‌లో 38 శాతం మేర నీటి లోటు ఏర్పడినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. దాదూ కెనాల్‌కు కేటాయించిన నీటిలో స్వల్ప భాగమే చేరుతుండగా, నార్త్ వెస్టర్న్, రైస్ కాలువల్లోనూ పరిస్థితి ఇదే విధంగా ఉంది. దీంతో ఖరీఫ్ సాగు పనులు ప్రారంభించలేక రైతులు చేతులెత్తేస్తున్నారు. వరి నర్సరీలు సిద్ధం చేయడానికే నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక నీటి కొరతకు తోడు పాకిస్థాన్‌లోని ప్రావిన్స్‌ల మధ్య వివాదాలు మరింత ముదురుతున్నాయి. తమకు రావాల్సిన నీటిని పంజాబ్ ప్రావిన్స్ అక్రమంగా వినియోగిస్తోందని సింధ్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. పంజాబ్‌కు కేటాయించిన 44 వేల క్యూసెక్కుల నీటికి బదులుగా 53 వేల 394 క్యూసెక్కుల నీటిని వాడుకుంటోందని, అంటే 21 శాతం అదనంగా తీసుకుంటోందని విమర్శిస్తోంది. అదే విధంగా తౌన్సా బ్యారేజ్ వద్ద కూడా కేటాయింపుల కంటే 9.3 శాతం అధికంగా నీటిని మళ్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు చష్మా బ్యారేజ్ వద్ద నీటి మట్టాలు పెరుగుతున్నప్పటికీ దిగువ ప్రాంతమైన సింధ్‌కు మాత్రం తగినంత నీటిని విడుదల చేయడం లేదని అక్కడి నేతలు మండిపడుతున్నారు. ఉద్దేశపూర్వకంగానే సింధ్‌పై వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తున్నారు.

ఈ పరిణామాలు పాకిస్థాన్‌లో రాజకీయ దుమారానికీ కారణమయ్యాయి. కరాచీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న నీటి సమస్యను పరిష్కరించడంలో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నేతృత్వంలోని సింధ్ ప్రభుత్వం విఫలమైందని జమాత్-ఎ-ఇస్లామీ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించింది. అయితే ఈ విమర్శలను పీపీపీ తిప్పికొడుతోంది. ఫెడరల్ వాటర్ మేనేజర్ల అసమర్థత, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్లే సింధ్ ఈ పరిస్థితిని ఎదుర్కొంటోందని పీపీపీ సింధ్ అధ్యక్షుడు నిసార్ అహ్మద్ ఖుహ్రో ఎదురుదాడికి దిగారు. దేశ వ్యవసాయోత్పత్తిలో అత్యధిక వాటా అందించే సింధ్‌కు తగిన నీటి వాటా ఇవ్వకపోవడం ఆర్థిక మారణహోమమేనని ఆయన వ్యాఖ్యానించారు.

సింధ్ ప్రావిన్స్ పాకిస్థాన్ వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలుస్తోంది. ప్రతి ఏటా సుమారు 55 లక్షల టన్నుల వరి ధాన్యం అక్కడ పండుతుంది. బియ్యం ఎగుమతుల ద్వారా దాదాపు 1.4 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్యాన్ని సమకూరుస్తోంది. దేశ వ్యవసాయోత్పత్తిలో దాదాపు 67 శాతం వాటా ఈ ప్రాంతానిదేనని పాకిస్థాన్ నేతలే చెబుతున్నారు. అలాంటి కీలక ప్రాంతంలో సాగునీటి కొరత కొనసాగితే రైతులు తీవ్ర నష్టాలు చవిచూడటమే కాకుండా పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపైనా భారీ ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యవసాయ దిగుబడులు తగ్గిపోతే ఆహార భద్రత, ఉపాధి, ఎగుమతులు అన్నీ దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ అవలంబించిన కఠిన వైఖరి, ఇప్పుడు పాకిస్థాన్‌లోని జలవనరుల నిర్వహణ లోపాలు, అంతర్గత విభేదాలను మరింత బహిర్గతం చేస్తోంది. ఒకవైపు భారత్ తన నిర్ణయంపై వెనక్కి తగ్గే సూచనలు కనిపించకపోగా, మరోవైపు పాక్‌లో నీటి పంపిణీ వివాదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సింధూ జలాల సంక్షోభం పాకిస్థాన్‌కు రానున్న రోజుల్లో మరింత పెద్ద సవాల్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# శ్రీశైల మహాక్షేత్రానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి





భారతీయ జనతా పార్టీ శ్రీశైల మండల అధ్యక్షులు శ్రీ చదువుల శ్రీను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైల మహాక్షేత్రానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి మెరుగైన సౌకర్యాల కల్పన గూర్చి,అలాగే శ్రీశైలం మండల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అదే విధంగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ (ౡ=ాూాూణ) పథకం కింద శ్రీశైలం అభివృద్ధి కోసం విడుదల చేసిన రూ. 43 కోట్ల నిధుల వినియోగం ద్వారా ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించకపోవడం,అప్పటి శ్రీశైల దేవస్థానం అధికారులు అమలు చేసిన పనులు భక్తుల అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ఉపయోగపడకపోవడం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వినియోగంపై సమగ్ర సమీక్ష నిర్వహించి,భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన ప్రణాళికలతో శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

అన్ని అంశాలను శ్రద్ధగా విన్న శ్రీ కిషన్ రెడ్డి ,శ్రీశైలం అభివృద్ధి,భక్తుల సౌకర్యాల విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి,అవసరమైన సహాయ,సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# భక్తుల సదుపాయాలపై సమీక్షా సమావేశం

**భక్తులకు ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండాలి**

**పారిశుద్ధ్యం మరియు త్రాగునీటి సరఫరా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**

**మెరుగైన సౌకర్యాల ఏర్పాట్లలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి.**

**భక్తులు వందశాతం సంతృప్తి పడే విధంగా సౌకర్యాలను మెరుగుపరచాలి**

**యం. శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి**



క్షేత్రాన్ని సందర్శించే భక్తులు దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా ఆయా ఏర్పాట్లు ఉండాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఆదేశించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాల కల్పనే దేవస్థానం లక్ష్యమని అన్నారు.

అదేవిధంగా మంచినీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, శౌచాలయాల నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనపై భక్తుల నుంచి వందశాతం సానుకూలత స్పందనే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.

క్యూలైన్లు, క్యూకాంప్లెక్సులలో వాటర్ క్యాన్లతో త్రాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాధిపతులను ఆదేశించారు. క్షేత్రపరిధిలో నీటి వినియోగంలో అంతరాయాలను క్రమబద్ధీకరించి వ్యర్థాలను తొలగించి మురుగునీటి వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అలాగే క్షేత్రపరిధిలో పైపులైన్ల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తుండాలని నీటివిభాగాన్ని ఆదేశించారు.

అదేవిధంగా భక్తులకు అవసరమైనంత మేర చల్లటి త్రాగునీటిని అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వాటరు వర్సు విభాగాన్ని ఆదేశించారు. గతంలో వలనే అన్ని సత్రాల వారు కూడా చలివేంద్రాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ విభాగాన్ని ఆదేశించారు. చలివేంద్రాలలో చల్లని నీటిని కూడా భక్తులకు అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం క్షేత్రపరిధిలోని దేవస్థానం కాటేజీలు, గదులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని సంబంధిత పరిసరాలలో చెత్తాచెదారాలు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని వసతి విభాగాన్ని ఆదేశించారు.

ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారులు బి. మల్లికార్జునరెడ్డి, కె. వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నెలల తర్వాత తెరుచుకున్న హోర్ముజ్ మార్గం..

# భారత నౌక 'దిశా'తో ప్రారంభమైన ఇంధన రవాణా!

అమెరికా-ఇరాన్ మధ్య నెలల తరబడి కొనసాగిన ఉద్రిక్తతలకు తెరపడుతూ శాంతి ఒప్పందం కుదరడంతో ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఊరట లభించింది. పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం నేపథ్యంలో ప్రపంచ చమురు, సహజవాయు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకునే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించనున్న తొలి నౌకగా 'దిశా' నిలిచింది. అమెరికా-ఇరాన్ మధ్య నెలల తరబడి కొనసాగిన ఉద్రిక్తతలకు తెరపడుతూ శాంతి ఒప్పందం కుదరడంతో ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఊరట లభించింది. పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం నేపథ్యంలో ప్రపంచ చమురు, సహజవాయు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకునే ప్రక్రియ ప్రారంభమైంది.

'దిశా' అనే ాచీ+ ట్యాంకర్ ఖతార్‌లోని రాస్ లఫాన్ పోర్టు నుంచి ద్రవీకృత సహజవాయువు (ాచీ+)ను తరలిస్తోంది. మాల్టా జెండా కింద నడుస్తున్న ఈ నౌక ాూ×ూ రికార్డుల్లో భారతీయ నౌకగా నమోదై ఉండటం ఆసక్తికరంగా మారింది. అమెరికా-ఇరాన్ ఘర్షణల కారణంగా మార్చి 2 నుంచి ఈ నౌక రాస్ లఫాన్‌లోనే నిలిచిపోయింది. అయితే శాంతి ఒప్పందం అనంతరం మళ్లీ ప్రయాణం ప్రారంభించినట్లు మెరైన్ ట్రాఫిక్ డేటా వెల్లడించింది. 277 మీటర్ల పొడవు, 44 మీటర్ల వెడల్పు ఉన్న ఆ నౌక మూడు నెలలకు పైగా పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకుపోయింది.

బ్లూమ్‌బెర్గ్ సేకరించిన షిప్-ట్రాకింగ్ సమాచారం ప్రకారం, మార్చి 1న ఈ ట్యాంకర్ ాచీ+ సరుకును లోడ్ చేసుకుని బయలుదేరేందుకు సిద్ధమైంది. కానీ యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రయాణం నిలిచిపోయింది. ఇప్పుడు ఒప్పందం కుదరడంతో హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే తొలి ట్యాంకర్‌గా 'దిశా' గుర్తింపు పొందుతోంది. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటన




తర్వాత హోర్మూజ్ జలసంధిని దాటనున్న తొలి పెద్ద ట్యాంకర్‌గా 'దిశా' నిలిచింది. ఇది గుజరాత్‌లోని దహేజ్ పోర్టుకు బయలుదేరింది. జూన్ 18న అది అక్కడికి చేరుకుంటుందని అంచనా.

ఇక ఒప్పందం ప్రకారం ఇరాన్ చమురు ఎగుమతులపై విధించిన కొన్ని ఆంక్షలను తాత్కాలికంగా సడలించనున్నట్లు సమాచారం. అలాగే అమెరికాలో స్తంభింపజేసిన సుమారు 25 బిలియన్ డాలర్ల విలువైన ఇరాన్ ఆస్తుల విడుదలపై కూడా అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది.

ఈ పరిణామాలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపుతున్నాయి. మార్చి నుంచి ఐరోపా, ఆసియాలో పెరిగిన గ్యాస్ ధరలు, సరఫరా కొరత సమస్యలకు ఇది ఉపశమనం కలిగించనుంది. శాంతి ఒప్పందం వార్తలతో అంతర్జాతీయ చమురు మార్కెట్లు కూడా స్పందించాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 4 శాతానికి పైగా పడిపోవడం, ఇంధన సరఫరా పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయనే సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో జ్యేష్ట అమవాస్య అన్నదానం



నిజాంపేట సర్కిల్ బాచుపల్లి మమత మెడికల్ కళాశాల ముందు సోమావతి అమావాస్య సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు వంగపల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం లో దాదాపు 250 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బాచుపల్లి డివిజన్, ఆర్యవైశ్య సంఘం బాచుపల్లి అధ్యక్షులు, ఐ వి ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ గత 22 నెలలుగా ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగిస్తున్నామని ఇలాగే ముందు ముందు కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి డివిజన్ సభ్యులు , మహిళ అధ్యక్షురాలు కవిత తో పాటుగా మహిళా సభ్యురాళ్ళు పాల్గొన్నారు.

## భార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బార్ అసోసియేషన్



హైకోర్టు ఏజిపి, కూకట్పల్లి భార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ జన్మదినశీ సందర్భంగా కూకట్పల్లి బార్ ఆసోసియేషన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బర్త్డే కేకును బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అర్చన పెల్లి ప్రకాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ , అఖిలేష్ తదితర సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ లకు ఇటీవల చట్టంగా మారిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బుక్స్ ను పంపిణీ చేశారు. కూకట్పల్లి న్యాయవాదులు తాండ్ర రమేష్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు.. అభిజీత్ దిప్కే పై దాడి.. అసలు ఏం జరిగిందంటే?




దేశవ్యాప్తంగా ప్రస్తుతం తీవ్ర సంచలనంగా మారిన కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. జైపూర్‌లో కాక్రోజ్ జనతాపార్టీ పేరిట చేపచేపట్టిన ధర్నాలో పాల్గొనేందుకు వచ్చిన అభిజీత్‌పై దాడి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవతున్నాయి. జైపూర్‌లో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి జరిగింది. దేశంలో నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా జైపూర్‌లోని అమరవీరుల స్మారక మందిరానికి దగ్గర ఏర్పాటు చేసిన ధర్నాలో పాల్గొనేందుకు వచ్చిన అభిజీత్ దీప్కేపై దాడి జరిగినట్టు తెలుస్తోంది. అతను వేదికపైకి రాగానే గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ఆయనపై దాడి చేయడం ప్రారంభించాడు. ఈ ఘటన అనంతరం, అభిజీత్ మద్దతుదారులు, కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలు దాడి చేసిన వ్యక్తిని అక్కడికక్కడే పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, దాడి వెనుక ఉద్దేశ్యం, దాడి చేసిన వ్యక్తి ఎవరనేది ఇంకా పూర్తిగా తెలియదు.

ఒక చిన్న మాటతో సోషల్ మీడియా నుంచి పుట్టుకొచ్చిన ఈ కాక్రోచ్ జనతా పార్టీ ఇప్పుడు దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. స్టార్ట్ చేసిన కొన్ని రోజులకే సోషల్ మీడియాలో కోట్ల కొద్ది ఫాలోవర్స్‌ను సంపాధించుకున్న ఈ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ వస్తోంది. తాజాగా నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ, హైదరాబాద్‌లోనూ ధర్నాలు నిర్వహించిన ఈ పార్టీ ఇవాళ జైపూర్‌లో ధర్నా చేపట్టింది. ఈ క్రమంలో ధర్నాలో పాల్గొనేందుకువ వచ్చిన అభిజీత్‌పై దాడి జరిగినట్టు తెలుస్తోంది.

# తాగునీటి కోసం రోడ్ ఎక్కిన ప్రగతి నగర్ ప్రజలు

**1000 రూపాయల ట్యాంకర్ 2000 లకు అమ్ముకుంటున్న ట్యాంకర్ యజమానులు**

**నీటి టాంకర్ల దోపిడీని అరికట్టాలని స్థానిక ప్రజల ధర్నా**

**ప్రగతి నగర్ వాటర్ బోర్డ్ సూపర్వైజర్ మల్లేష్ పై విచారణ జరపాలని ప్రజల డిమాండ్**

**అక్రమ మార్గంలో నీటి ట్యాంకర్ల అమ్మకాలను అరికట్టాలి**

**తాగునీటి సంక్షోభంపై ప్రగతి నగర్ వాటర్ వర్క్స్ వద్ద ప్రజల ధర్నా**

**ప్రగతి నగర్ నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం జిఎం నాగ పరిమళ**








5నిజాంపేట్ సర్కిల్ పరిధిలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యల పరిష్కారం కోసం సోమవారం ప్రగతి నగర్ వాటర్ వర్క్స్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, నిజాంపేట్ సర్కిల్ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మంచినీరు సజావుగా వదలాలని రోజు గంట సేపు నీళ్లు వదలాలని ఇక్కడ జరుగుతున్న ట్యాంకర్ల నీటి దోపిడిని అరికట్టాలని వాటర్ వర్క్స్ సూపర్వైజర్ మల్లేష్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని అధిక డబ్బులకు అమ్ముకుంటున్న వాటర్ ట్యాంకర్లపై చర్యలు తీసుకోవాలని వెయ్యి రూపాయల ట్యాంకర్ కు 2000 వసూలు చేస్తున్నారని దీనిని వెంటనే అరికట్టాలని డబ్బులు ఇవ్వకపోతే రెండు రోజులకు కూడా రాని టాంకర్ వేయి రూపాయలు అదనంగా ఇస్తే గంటలోగా ట్యాంకర్ వస్తుందని వీటన్నిటిని అధికారులు నిర్మూలించాలని ధర్నా నిర్వహించారు. ధర్నా విషయం తెలుసుకున్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఎచ్ఎంఔబ్ల్యూఎస్ఎస్బీ) జనరల్ మేనేజర్ నాగ పరిమళ , డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని తాగునీటి కొరత, కనీస బిల్లుల వసూళ్లు, ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలు, పైప్‌లైన్ లీకేజీలు, సిబ్బంది కొరత, నీటి సరఫరాలో లోపాలు వాటర్ వర్క్స్ సూపర్వైజర్ మల్లేష్ పై విచారణ జరపాలని తదితర అంశాలపై సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.నిజాంపేట్ సర్కిల్‌లో సుమారు 5 లక్షల జనాభా నివసిస్తున్నప్పటికీ, జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 3 నుండి 5 కోట్ల లీటర్ల నీటి అవసరం ఉండగా, ప్రస్తుతం సరఫరా అవుతున్న నీరు చాలా తక్కువగా ఉందని తెలిపారు. గత పదేళ్లుగా ట్రాన్స్‌మిషన్ అలోకేషన్ ఆర్డర్ (టీఏఓ) పెంచకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.అలాగే వారానికి ఒక్కసారి మాత్రమే నీటి సరఫరా చేస్తున్నప్పటికీ కనీస బిల్లులు వసూలు చేయడం అన్యాయమని, ప్రజలకు తాగునీరు అందకపోయినా ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలకు సుమారుగా ఒక అపార్ట్మెంట్ కు 20 నుండి 30 ట్యాంకర్లు పడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు మరియు జేఏసీ ప్రతినిధులు క్రింది ప్రధాన డిమాండ్లను అధికారుల ముందుంచారు:

- ప్రగతి నగర్ ప్రాంతానికి రోజుకు కనీసం 1 కోటి లీటర్ల తాగునీటి సరఫరా చేయాలి.
- నిజాంపేట్ -- బాచుపల్లి ప్రాంతాలకు రోజుకు కనీసం 2 కోట్ల లీటర్ల నీటి సరఫరా చేయాలి.
- అదనంగా 20 ఎం ఎల్ సామర్థ్యం గల నీటి నిల్వ ట్యాంకులను నిర్మించాలి.
- రోజు విడిచి రోజు అయినా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి.
- కనీస బిల్లుల విధానాన్ని పునఃసమీక్షించాలి.
- ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలపై విచారణ జరపాలి.
- నిజాంపేట్ సర్కిల్‌కు కనీసం 14 ఎం జి డి నీటి సరఫరా కోసం అవసరమైన టి ఏ ఓ మంజూరు చేయాలి.
- పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచి లీకేజీల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు.

వాటర్ ట్యాంకర్ ఇస్తానుసార వసూలు ఆపాలి .

అయితే వారం రోజుల్లోగా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిఎం నాగపరిమల స్పందించి త్వరలోనే ఇక్కడ ఉన్న మంచినీటి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని అలాగే వాటర్ ట్యాంకర్ అక్రమాలను విచారిస్తామని వాటర్ వర్క్స్ సూపర్వైజర్ మల్లేష్ పై కూడా విచారణ జరిపి ఏదైనా తప్పు జరిగినట్టు తేలితే తప్పకుండా అతనిని విధులు నుండి తొలగించదానికి కూడా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామకృష్ణారెడ్డి, ఆకుల సతీష్ ముదిరాజ్, సాంబశివరెడ్డి ,ఏవి రెడ్డి, శ్రీకర్ గుప్తా, భాస్కర్ రెడ్డి ,ఉప్పు జస్వంత్, సుబ్బు, తదితర కాలనీ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఉద్భవించిన దేశోద్ధారకుడు - డాక్టర్ దాసి నాగరాజు

నిజాంపేట్ గ్రామ దండోరా ప్రతినిధి జూన్ 14 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వర్గం జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లో ఎస్సీ పెద్దలు అంజయ్య వీరేష్ ఆధ్వర్యంలో జరిగిన బస్తీ సంపర్క్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల సంక్షేమం గురించి ఉద్భవించిన దేశోద్ధారకుడు అన్నారు. దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలలో కుటుంబ పాలన ఉంటుందని,రాజకీయ అవినీతి లేని ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని తెలిపారు.దేశంలో పారదర్శక పాలన కోసం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడం కోసం ఒక్క రూపాయి అవినీతి లేకుండా డిబిటి పద్ధతి ద్వారా సుమారు 37 లక్షల కోట్ల రూపాయలు నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల ఖాతాలలోనికి పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పని కావాలన్నా కమిషన్ల కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయహస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇస్తానన్న 12 లక్షలు ఏమైనవో ఎస్సీ బస్తీకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి కాలర్ పట్టుకుని ని లదీయాలన్నారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగ్ది, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జయశంకర్,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ బలరాం, కాంతి, సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరోక్షసేవగా బయలువీరభద్రస్వామివారి విశేషపూజ

నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 14 (గ్రామ దండోరా న్యూస్) ఈ రోజు(14.06.2026) ఉదయానికి అమావాస్య ఘడియలు రావడంతో శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామి వారికి దేవస్థానం విశేషపూజలను నిర్వహిస్తున్నది.

ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి

ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది.

కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది.

ఈ రోజు పరోక్షసేవ ద్వారా 40 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కర్ణాటక, తమిళనాడు, న్యూ ఢిల్లీ, గుజరాత్, తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు.

కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది.

ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది.

ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు.

కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది.

సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది.

ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును

### ప్రపంచ ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీలో భారీగా ఉద్యోగాల కోత..!

ప్రపంచ ప్రఖ్యాత మీడియా సంస్థ బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) భారీ స్థాయిలో ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోంది. వ్యయ నియంత్రణ ప్రణాళికలో భాగంగా, వచ్చే వారం తన వార్తా విభాగం నుంచి వందలాది మంది ఉద్యోగులను తొలగించనుంది. సంస్థవ్యాప్తంగా మొత్తం 2,000 మంది ఉద్యోగులను తొలగించాలని భావిస్తుండగా, అందులో ఇది మొదటి దశ కానుంది. ఈ మేరకు 'లైవ్ మింట్' ఓ కథనం వెలువరించింది.గత కొంతకాలంగా బీబీసీ తీవ్ర ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటోంది. లైసెన్స్ ఫీజు చెల్లించే వారి సంఖ్య తగ్గడం, ఫీజు చెల్లింపుల్లో ఎగవేతలు పెరగడం వంటి కారణాల వల్ల సంస్థ ఆదాయం గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో, రాబోయే రెండు మూడేళ్లలో 500 మిలియన్ పౌండ్లను ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా గత 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతటి భారీ స్థాయి ఉద్యోగాల తొలగింపు ప్రక్రియను చేపట్టింది.బీబీసీ మొత్తం సిబ్బందిలో దాదాపు నాలుగో వంతు మంది వార్తా విభాగంలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వార్తా విభాగానికి కేటాయించే బడ్జెట్‌లో 15 శాతం వరకు కోత విధించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# భారత సైన్యం చేతికి హైదరాబాద్ టెక్నాలజీ.. రంగంలోకి 41 జేకే 250ఈ డ్రోన్స్

భారత రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తూ, 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన డ్రోగో ఏరోస్పేస్ సంస్థ సరికొత్త రికార్డు సృష్టించింది. రూ.72 కోట్ల సైనిక కాంట్రాక్ట్‌లో భాగంగా తొలి విడతగా 41 అధునాతన 'జేకే 250ఈ' డ్రోన్లను భారత ఆర్మీకి అందజేసింది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసలు అందుకున్న ఈ స్వదేశీ రక్షణ సాంకేతిక సంస్థ త్వరలో మహేశ్వరంలో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రారంభం కానుంది.

భారత రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తూ, 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన డ్రోగో ఏరోస్పేస్ సంస్థ సరికొత్త రికార్డు సృష్టించింది. భారతీయ రక్షణ రంగానికి స్వదేశీ సాంకేతికత అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్న ఈ సంస్థం తాజాగా భారత సైన్యానికి 41 జేకే 250ఈ డ్రోన్లను అందజేసింది. మొత్తం రూ .72 కోట్ల విలువైన ఈ ప్రాజెక్ట్‌లో మొదటి బ్యాచ్ డ్రోన్లను నాసిక్‌లో ఉన్న సథరన్ కమాండ్ అధికారులు అందజేసిన ఈ సంస్థ.. మిగిలిన డ్రోన్లను ఆగస్టు నాటికి పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకుంది. ఈ సంస్థ తొలి విడతతో విజయవంతగా డ్రోన్లను అందించడం.. సంస్థ అభివృద్ధితో పాటు దేశీయ రక్షణ తయారీ రంగంలో కూడా ఒక కీలక మైలురాయిగా నిలిచింది.

**డ్రోన్ తయారీ సంస్థ నుండి 'ఏరోస్పేస్ ఎకోసిస్టమ్'గా మార్పు**

హైదరాబాద్‌లోని మాదాపూర్ కేంద్రంగా విజయవంతంగా పనిచేస్తున్న డ్రోగో డ్రోన్స్ సంస్థ, ఇటీవలే తన పేరును 'డ్రోగో ఏరోస్పేస్'గా మార్చుకుంది. కేవలం డ్రోన్ల తయారీకే పరిమితం కాకుండా.. విమానాలు, ఉపగ్రహాలు, డ్రోన్లు, అంతరిక్ష నౌకల రూపకల్పన, తయారీ మరియు నిర్వహణకు తోడ్పడే సాంకేతిక, పారిశ్రామిక, పరిశోధనా కేంద్రంగా ఈ సంస్థ అభివృద్ధి చెందింది. రక్షణ, నిఘా, తదుపరి తరం మానవరహిత వైమానిక వ్యవస్థల అభివృద్ధిపై సంస్థ ప్రస్తుతం ప్రత్యేక దృష్టి సారించింది.

**3 గంటల పాటు నిరంతర నిఘా**

డ్రోగో ఏరోస్పేస్ తయారు చేసిన ఈ ఆధునిక డ్రోన్లు ఒకసారి ఛార్జింగ్ చేస్తే మూడు గంటల పాటు నిరంతరాయంగా ఆకాశంలో ఎగురుతాయి. ఇవి సరిహద్దుల్లో నిఘాకు, ఇతర వ్యూహాత్మక సైనిక అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని రక్షణ నిపుణులు పేర్కొంటున్నారు.




**రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు ప్రశంసలు**

ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తి జిల్లాలో జరిగిన 'రక్షణ ఉత్పత్తుల కేంద్రం, డ్రోన్ సిటీ' శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో డ్రోగో ఏరోస్పేస్ తన ఉత్పత్తులను ప్రదర్శించింది. వీటిని పరిశీలించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబు సంస్థ ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసించారు. డ్రోన్ల తయారీకి ఉపయోగించిన అత్యాధునిక సాంకేతికతను, సంస్థ సామర్థ్యాలను వారు అడిగి తెలుసుకున్నారు. స్వదేశీ సాంకేతికత ద్వారా భారత సాయుధ దళాలను బలోపేతం చేయడానికి డ్రోగో చేస్తున్న కృషిని వారు అభినందించారు.

**దేశ సేవలో భాగమవ్వడం గర్వకారణం: సీఈఓ యశ్వంత్ బొంతు**

ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ యశ్వంత్ బొంతు మాట్లాడుతూ.. దేశంలో ప్రముఖ స్వదేశీ ఏరోస్పేస్, రక్షణ సాంకేతిక సంస్థగా ఎదగడమే 'డ్రోగో ఏరోస్పేస్'గా రూపాంతరం చెందడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. భారత సైన్యానికి తొలి విడతగా 41 జేకే 250ఈ డ్రోన్లను అందించడం మా సంస్థకు గర్వకారణం. ఇది మా సాంకేతిక నైపుణ్యం, తయారీ సామర్థ్యం, క్వాలిటీ స్టాండర్డ్స్‌కు నిదర్శనం. భవిష్యత్ రక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరికొత్త రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తూ, భారత రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. అని తెలిపారు.

**తెలంగాణలో రూపుదిద్దుకుంటున్న అధునాతన ప్లాంట్**

సంస్థ విస్తరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (జువీజ) లో డ్రోగో ఏరోస్పేస్‌కు ఐదున్నర ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడ లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సరికొత్త డ్రోన్ తయారీ కేంద్రాన్ని సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం సంస్థలో 300 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, ఈ నూతన ప్లాంట్ ద్వారా మరో 500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఈఓ యశ్వంత్ బొంతు వెల్లడించారు.

**అత్యాధునిక రక్షణ వ్యవస్థల అభివృద్ధిపై దృష్టి**

డ్రోగో ఏరోస్పేస్ ప్రస్తుతం పలు అత్యాధునిక స్వదేశీ రక్షణ, ఏరోస్పేస్ ప్లాట్‌ఫారమ్‌ల అభివృద్ధిపై పని చేస్తోంది. వాటిలో లోయిటరింగ్ మ్యూనిషన్స్ (రాశీఓవతీఱఅస్త్ర వీబఅఓఱశీఅం), దీర్ఘకాలిక సామర్థ్యం కలిగిన యూ ఏ వీ లు (రాశీఅస్త్ర-జుఅనబతీఖుఅఎవ ఖూఎం), కృత్రిమ మేధస్సు (ూ×) ఆధారిత వైమానిక ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌లు, అధునాతన నిఘా, రికానైసెన్స్ వ్యవస్థలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఏరోస్పేస్ ఉత్పత్తులు ముఖ్యమైనవి. దేశ భద్రతా అవసరాలకు అనుగుణంగా స్వదేశీ సాంకేతికతతో రూపకల్పన చేసి, తయారు చేసిన పరిష్కారాలను అందించడం సంస్థ ప్రధాన లక్ష్యంగా పేర్కొంది.

**భారత రక్షణ తయారీ రంగానికి బలమైన తోడ్పాటు**

భారత ప్రభుత్వం స్వదేశీ రక్షణ ఉత్పత్తి, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం, దేశీయ పరిశ్రమల ప్రోత్సాహంపై ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో డ్రోగో ఏరోస్పేస్ పురోగతి స్ఫూర్తిదాయకంగా నిలవనుంది. సంస్థ విజయాలు దేశ భద్రతను బలోపేతం చేయడమే కాకుండా, ఉపాధి అవకాశాల సృష్టి, సాంకేతిక ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి కూడా దోహదపడనున్నాయి. భారత సైన్యానికి సంబంధించిన కీలక ఆర్డర్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా డ్రోగో ఏరోస్పేస్, అత్యాధునిక మానవరహిత వైమానిక వ్యవస్థల రూపకల్పన, తయారీ , సరఫరా సామర్థ్యాలను నిరూపించుకుని,

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |



# వ్యాపారం

## ఓర్నీ.. మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు..

## తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతుందంటే..



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధరలు ఇటీవల తగ్గినట్లే తగ్గి మళ్లీ ఒక్కసారిగా పెరిగాయి.. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, డిమాండ్ నేపథ్యంలో ధరలు పెరుగుతున్నాయని.. పేర్కొంటున్నారు నిపుణులు..బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధరలు ఇటీవల తగ్గినట్లే తగ్గి మళ్లీ ఒక్కసారిగా పెరిగాయి.. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, డిమాండ్ నేపథ్యంలో ధరలు పెరుగుతున్నాయని.. పేర్కొంటున్నారు నిపుణులు.. ఇటీవల ధరలు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ.. మళ్లీ పెరగడంతో వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది..

సోమవారం బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు 2450 మేర పెరిగి.. రూ.1,51,530కి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం రూ. 2250 మేర పెరిగింది. వెండి దాదాపు రూ.10 వేల వరకు పెరిగింది. కాగా.. మంగళవారం కూడా ధరల్లో మార్పులు కనిపించనున్నాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. మంగళవారం (జూన్ 16, 2026 ) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ.10 మేర పెరిగి.. రూ.1,51,540 గా ఉంది.22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములపై రూ.10 పెరిగి.. రూ.1,38,910 గా ఉంది.వెండి కిలోపై రూ.100 మేర పెరిగి.. రూ.2,65,100 గా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,51,540, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,38,910 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,80,100 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,51,540, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,38,910 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,80,100 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,51,690, 22 క్యారెట్ల ధర రూ.1,39,060 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 ఉంది.

## రూ.30,000 జీతంతో

## కూడా ధనవంతులు కావాలనుకుంటున్నారా?






నేటి ద్రవ్యోల్బణం అధికంగా ఉన్న కాలంలో, పొదుపు చాలా కీలకం. కష్టాలు ఎప్పుడు వస్తాయో చెప్పలేం. ఇలాంటి సమయాల్లో మీ పొదుపే మీకు అతిపెద్ద అండగా నిలుస్తుంది. అయితే, తక్కువ జీతంతో నెలవారీ ఖర్చులన్నీ ఎలా తీర్చుకోవాలి..? ఎలా పొదుపు చేయాలో తెలియక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ఎక్కువ జీతాలు ఉన్నవారికి పొదుపు చేయడం సులభం కావచ్చు. కానీ, తక్కువ జీతాలు ఉన్నవారికి ఇది కొంచెం సవాలుగా ఉంటుంది. మేము మీకు ఒక అంచనా ఆదాయాన్ని ఇస్తున్నాము. మీ జీతం 30,000 రూపాయలు అనుకుందాం. కాబట్టి, 30,000 రూపాయలతో మీ ఖర్చులను తీర్చుకుంటూ ఎలా పొదుపు చేయవచ్చో తెలుసుకుందాం.

రూ.30,000 జీతంతో కూడా ధనవంతులు ఆర్థికంగా స్థిరపడటానికి ఎంత సంపాదిస్తున్నామన్నది ముఖ్యం కాదు, సంపాదించిన దాంట్లో ఎంత పొదుపు చేస్తున్నామన్నదే ముఖ్యం. చాలామంది నెల మధ్యలోనే జీతం ఖర్చైపోయి, మిగిలిన రోజులు ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టడానికి ఆర్థిక నిపుణులు సూచించే అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి '50-30-20' రూల్.

ఏమిటీ 50-30-20 రూల్?

ఈ ఫార్ములా మీ నెలవారీ ఆదాయాన్ని మూడు వర్గాలుగా విభజిస్తుంది:

50శాతం -- అవసరాలు (చీవవంం):

మీ జీతంలో సగం (అంటే రూ.30,000 జీతంలో రూ.15,000) కేవలం నిత్యావసరాలకు మాత్రమే వాడాలి. ఇందులో ఇల్లు అద్దె, కరెంట్ బిల్లు, కిరాణా సామాగ్రి, రవాణా ఖర్చులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు వంటివి ఉంటాయి. ఇవి ఖచ్చితంగా చేయాల్సిన ఖర్చులు.

గుడ్లను కాపాడుకోవడానికి ట్రాక్టర్‌కు ఎదురొడ్డిన పక్షి.. వీడియో

30శాతం -- కోరికలు (ఝిుత్ం):

తర్వాతి 30శాతం (అంటే రూ.9,000) మీ వ్యక్తిగత ఇష్టాల కోసం. అంటే బయట తినడం, సినిమాలు, షాపింగ్, నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్లు వంటివి. ఇవి లేకపోయినా బతకవచ్చు. కానీ, మనకు ఆనందాన్నిచ్చే ఖర్చులు. ఒకవేళ మీ అవసరాలు 50శాతం కంటే ఎక్కువ అవుతుంటే, ఈ కోరికల నుండి కోత విధించి అవసరాలకు సర్దుబాటు చేసుకోవాలి.

3. 20శాతం -- పొదుపు, పెట్టుబడులు (ఝుజఅఅస్త్రం ఽ ×అజవర్ఎవత్ం): చివరి 20శాతం (అంటే రూ.6,000) భవిష్యత్తు కోసం పొదుపు చేయాలి. ఇది మీ అత్యవసర నిధి (జుఎవతీస్రవఅషఎ ఖీబఅఎ)కి లేదా మ్యూచువల్ ఫండ్స్, ఎస్ఐపీ (ూఖూ), లేదా ఇతర పెట్టుబడులకు వెళ్లాలి.

రూ.30,000 జీతంతో అమలు చేయడం ఎలా?

బడ్జెట్ ట్రాకింగ్: మొదటి నెలలో మీ ఖర్చులను ఒక పుస్తకంలో లేదా యాప్‌లో రాసుకోండి. అప్పుడు ఎక్కడ అనవసరమైన ఖర్చులు అవుతున్నాయో తెలుస్తుంది.

# క్రీడలు

## ధోని తర్వాత అతనే కెప్టెన్ అనుకున్న..! మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి సంచలన కామెంట్స్



ఢభారత క్రికెట్ చరిత్రలో ధోని మూడు ఐసీసీ ట్రోఫీలతో మహోన్నత కెప్టెన్‌గా నిలిచాడు. ధోని తర్వాత విరాట్ కోహ్లీ భారత జట్టును నడిపించగలడని రవిశాస్త్రి ముందే గుర్తించారు. ధోని వారసత్వాన్ని కోహ్లీ సమర్థవంతంగా కొనసాగించి, ముఖ్యంగా టెస్టుల్లో టీమిండియాను ప్రపంచ ఆధిపత్య శక్తిగా మార్చాడు. ధోని సైతం కోహ్లీని తన వారసుడిగా చూశాడు.

ధోని తర్వాత అతనే కెప్టెన్ అనుకున్న..! మాజీ భారత క్రికెట్ చరిత్రలో మహేంద్ర సింగ్ ధోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్ అనే విషయం కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ధోని కెప్టెన్సీలో 2007 టీ20 వరల్డ్ కప్, 2011లో వన్డే వరల్డ్ కప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది భారత జట్టు. మూడు ఐసీసీ ట్రోఫీలు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోని పేరు భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంది. ధోని కెప్టెన్సీలో టీమిండియా ఒక స్వర్ణ యుగంలో ప్రయాణించచదని చెప్పవచ్చు. అలాంటి ధోని కెప్టెన్సీ నుంచి తప్పుకుంటే భారత జట్టును ఎవరు నడిపిస్తారనే కంగారు అప్పట్లో క్రికెట్ అభిమానుల్లో ఉండేది. వాటికి సమాధానంగా విరాట్ కోహ్లీ నిలిచాడు.

అయితే ధోని తర్వాత టీమిండియా కెప్టెన్‌గా ఎవరు అవుతారనే విషయం తానకు ముందే తెలిసిందంటూ టీమిండియా మాజీ క్రికెటర్, మాజీ హెడ్ కోచ్, ప్రముఖ కామెంటేటర్ రవి శాస్త్రి తెలిపారు. ధోని రిటైర్మెంట్‌కి ముందు విరాట్ కోహ్లీ నెక్స్ లీడర్ అనే విషయాన్ని తాను చాలా త్వరగా గుర్తించాను అంటూ రవి శాస్త్రి వెల్లడించారు. విరాట్ కోహ్లీలో ఉన్న ఆ లీడర్‌షిప్ క్వాలిటీస్ తనకు ముందు తెలిసినట్లు ఆయన పేర్కొన్నారు. విరాట్ కోహ్లీని చూసిన ప్రతి సారి.. దిగ్గజ క్రికెటర్ వీవ్ రిచర్డ్స్ తన ఆలోచనల్లోకి వస్తాడని ఆయన తెలిపారు.

కాగా ధోని తర్వాత ఆ లెగసీని విరాట్ కోహ్లీ సైతం కొనసాగించిన విషయం తెలిసిందే. కోహ్లీ కెప్టెన్సీలో ఐసీసీ ట్రోఫీ రాలేదనే మాటే కానీ.. ప్రపంచ క్రికెట్‌పై భారత జట్టు ఆధిపత్యం మాత్రం అలాగే కొనసాగింది. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో టీమిండియా ఒక తిరుగులేని శక్తిగా అవతరించింది. కోహ్లీ కెప్టెన్సీలో భారత టెస్ట్ క్రికెట్‌కు గోల్డెన్ ఎరాగా చెప్పవచ్చు. ప్రపంచ టెస్ట్ క్రికెట్‌ను కోహ్లీ సేన శాసించింది.

## రుసగా మూడో మ్యాచ్‌లోనూ ఫెయిల్..

## ఫ్యాన్స్ ఆశలన్నీ అడియాశలు చేసిన వైభవ్




శ్రీలంక ఏతో జరిగిన కీలక ట్రై సిరీస్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి నిరాశపరిచాడు. వరుసగా మూడో ఇన్నింగ్స్‌లోనూ తక్కువ స్కోరుకే అవుట్ కావడంతో అభిమానులు నిరుత్సాహానికి గురయ్యారు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతని నిలకడలేని ప్రదర్శనపై ఇప్పుడు తీవ్ర చర్చ సాగుతోంది.ఐపీఎల్ 2026లో తన ధనాధన్ బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించి ఇండియా ూ జట్టులోకి వచ్చిన 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత ట్రై సిరీస్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. శ్రీలంకలో జరుగుతున్న వన్డే ట్రై సిరీస్‌లో భాగంగా శ్రీలంక ూ తో సోమవారం జరుగుతున్న మ్యాచ్‌లో వైభవ్ మరోసారి తక్కువ స్కోరుకే అవుట్ అయ్యాడు. దీంతో ఈ టోర్నమెంట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ ఫ్లాప్ అయి.. ఫెయిల్యూర్స్ హ్యాట్రిక్‌ను నమోదు చేశాడు. వన్డే ఫార్మాట్‌లో క్రీజులో ఎక్కువసేపు నిలదొక్కుకోలేక త్వరగానే వికెట్ పారేసుకుంటున్నాడు.

ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ ఆరంభంలో కాస్త మంచి టచ్‌లోనే కనిపించాడు. లంక బౌలర్లను ఎదుర్కొంటూ తక్కువ బంతుల్లోనే 3 ఫోర్లు, ఒక అద్భుతమైన సిక్సర్ బాదాడు. అయితే ఈ మెరుపులు ఎక్కువసేపు సాగలేదు. కేవలం 14 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 21 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఇన్నింగ్స్ నాల్గవ ఓవర్లోనే భారత జట్టు తొలి వికెట్ రూపంలో వైభవ్‌ను కోల్పోవాల్సి వచ్చింది. మంచి ఆరంభం లభించినప్పటికీ దాన్ని భారీ స్కోరుగా మలచడంలో ఈ యువ ప్లేయర్ విఫలమయ్యాడు.

నాలుగో ఓవర్ మొదటి బంతికే ఫోర్ కొట్టిన వైభవ్ మంచి ఊపులో కనిపించాడు. ఆ ఓవర్ నాల్గవ బంతిని డిఫెండ్ చేసినప్పటికీ, ఐదో బంతికి మళ్లీ భారీ షాట్ ఆడాలనే ఆత్రుత ప్రదర్శించాడు. బంతి లైన్ సరిగ్గా అంచనా వేయకుండానే బ్యాట్‌ను గాల్లోకి బలంగా తిప్పేసాడు. దాంతో బంతి బ్యాట్ అంచుకు తగిలి గాల్లోకి లేచింది. అక్కడ సిద్ధంగా ఉన్న లంక ఫీల్డర్ ఎలాంటి తప్పు చేయకుండా క్యాచ్ అందుకోవడంతో వైభవ్ ఇన్నింగ్స్ ముగిసింది. క్రీజులో కుదురుకోవాల్సిన సమయంలో అనవసరమైన షాట్‌కు ప్రయత్నించి వికెట్ సమర్పించుకోవడంపై విమర్శలు వస్తున్నాయి.

ఈ ట్రై సిరీస్‌లో ఇప్పటివరకు వైభవ్ సూర్యవంశీ ఆడిన మూడు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 79 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇందులో అఫ్గానిస్తాన్‌పై చేసిన 44 పరుగులే అత్యధిక స్కోరు కావడం గమనార్హం. అతను ఈ సిరీస్‌లో ఎంతగా తడబడుతున్నాడంటే.. మూడు మ్యాచ్‌లు కలిపి మొత్తం కేవలం 48 బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. వన్డే లాంటి సుదీర్ఘ ఫార్మాట్‌లో ఓపెనర్‌గా వచ్చి పవర్‌ప్లే ముగియక ముందే అవుట్ అవ్వడం టీం ఇండియా మేనేజ్‌మెంట్‌కు ఆందోళన కలిగిస్తోంది.

వైభవ్ సూర్యవంశీ ఆడే శైలి పూర్తిగా టీ20 ఫార్మాట్‌కు సరిపోతుంది కానీ వన్డే మ్యాచ్‌లకు వచ్చేసరికి అతని లిస్ట్-ఎ రికార్డులు అస్సలు బాలేవు. ఇప్పటివరకు అతను ఆడిన 11 లిస్ట్-ఎ వన్డే మ్యాచ్‌లలో కేవలం రెండు సార్లు మాత్రమే యాభై పరుగుల మార్కును దాటగలిగాడు. ఇక నేటి మ్యాచ్‌లో వైభవ్‌తో పాటు మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ కూడా దారుణంగా విఫలమయ్యాడు. కేవలం 11 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో టాప్ ఆర్డర్ ఇద్దరూ త్వరగానే అవుట్ అవ్వడంతో భారత యువ జట్టు ఒత్తిడిలో పడింది.

# ఇరాన్ అమెరికా దళాలు ఉపసంహరణ.. హోర్ముజ్‌కు స్వేచ్ఛ..! శాంతి ఒప్పందంలోని కీలక అంశాలు ఇవే!

107 రోజుల సంఘర్షణను ముగించేందుకు అమెరికా, ఇరాన్‌లు ఒక ఒప్పందానికి వచ్చాయి. స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాల మధ్య ఈ శాంతి ఒప్పందంపై సంతకాలు జరగనున్నాయి. ఆదివారం (జూన్ 14) సాయంత్రం ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇది హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి కూడా మార్గం సుగమం చేస్తుంది. ఈ శాంతి ఒప్పందం ప్రపంచ ఇంధన మార్కెట్లపై ఒత్తిడిని తగ్గిస్తుంది.

107 రోజుల సంఘర్షణను ముగించేందుకు అమెరికా, ఇరాన్‌లు ఒక ఒప్పందానికి వచ్చాయి. స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాల మధ్య ఈ శాంతి ఒప్పందంపై సంతకాలు జరగనున్నాయి. ఆదివారం (జూన్ 14) సాయంత్రం ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇది హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి కూడా మార్గం సుగమం చేస్తుంది. ఈ శాంతి ఒప్పందం ప్రపంచ ఇంధన మార్కెట్లపై ఒత్తిడిని తగ్గిస్తుంది.

అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందంలోని కీలక అంశాలు

అమెరికా, ఇరాన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ ఇద్దరూ ధృవీకరించారు. ఈ ఒప్పందంపై అధికారికంగా స్విట్జర్లాండ్‌లో సంతకాలు జరగనున్నాయి. ఈ సంతకాల కార్యక్రమానికి అమెరికా తరపున జె.డి. వాన్స్, ఇరాన్ తరపున అరాఘ్చి, ఘాలిబాఫ్‌లు హాజరుకానున్నారు.

రెండు దేశాలు తక్షణమే సైనిక కార్యకలాపాలను నిలిపివేస్తాయి. ఈ ఒప్పందంలో లెబనాన్‌లోని సంఘర్షణను ముగించే ప్రతిపాదన కూడా ఉంది.

అమెరికా, ఇరాన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో పాకిస్తాన్ మధ్యవర్తి పాత్ర పోషించింది. పాకిస్తాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ ఈ శాంతి ఒప్పందాన్ని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ప్రకటించారు.

60 రోజుల కాల్పుల విరమణ సమయంలో, ఇరు దేశాల మధ్య రాజీ ఒప్పందంపై చర్చలు జరుగుతాయి. ఇందులో ఇరాన్‌పై ఆంక్షలు, స్తంభింపజేసిన నిధుల విడుదల, అణు కార్యక్రమం వంటి అంశాలపై చర్చలు ఉంటాయి. తుది ఒప్పందం అమలయ్యే వరకు తాత్కాలిక ఏర్పాట్లు కొనసాగుతాయి.

అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందంతో, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి మార్గం సుగమమైంది. శుక్రవారం (జూన్ 19) నుంచి హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో ప్రకటించారు. అంతేకాకుండా, ఇరాన్ ఓడరేవుపై అమెరికా విధించిన దిగ్బంధనాన్ని కూడా ఎత్తివేస్తుంది.

ముసాయిదా ఒప్పందం ప్రకారం, అమెరికా స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులలో సుమారు 25 బిలియన్ డాలర్లను విడుదల చేస్తుంది. ఈ మొత్తంలో సగం, అంటే 12 బిలియన్ డాలర్లను, ఒప్పందం ఖరారు కాకముందే విడుదల చేయనున్నారు.



ముసాయిదా ఒప్పందం ప్రకారం, అమెరికా స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులలో సుమారు 25 బిలియన్ డాలర్లను విడుదల చేస్తుంది. ఈ మొత్తంలో సగం, అంటే 12 బిలియన్ డాలర్లను, ఒప్పందం ఖరారు కాకముందే విడుదల చేయనున్నారు.ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని, అలాగే తన యురేనియం సుసంపన్నం చేసే కార్యక్రమాన్ని విస్తరించబోమని హామీలు ఇస్తుంది.హోర్ముజ్ జలసంధిని తెరవడం నుండి స్తంభింపజేసిన నిధులను విడుదల చేయడం వరకు, అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం కోసం ఇవి 14 కీలక షరతులు.పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణ ముగియడం, హోర్ముజ్ జలసంధిని తెరవడం ప్రపంచ ఇంధన మార్కెట్‌కు గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తుందని భావిస్తున్నారు. హోర్ముజ్ జలసంధి గణనీయమైన మొత్తంలో చమురు, ఎల్‌పిజి సరఫరాలను తీసుకువెళుతుంది. ఇరాన్ దీనిని మూసివేయడం ఇంధన సరఫరాలకు అంతరాయం కలిగించి, ధరల పెరుగుదలకు దారితీసింది.

అమెరికా, ఇరాన్‌ల మధ్య జరిగిన ఒప్పందంలో ఇజ్రాయెల్ అధికారికంగా భాగస్వామి కాదు. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై ఇజ్రాయెల్‌లో అసంతృప్తి నెలకొంది. ఇరాన్‌ను అణ్వాయుధాలు సమకూర్చుకోవడానికి అనుమతించబోమని ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు తేల్చి చెప్పేశారు. దీనిని ప్రతిపక్ష నాయకులు ఇజ్రాయెల్ విదేశాంగ, భద్రతా విధానంలో ఒక పెద్ద వైఫల్యంగా అభివర్ణించారు.

# లెబనాన్ నుంచి వెనక్కి తగ్గం- ఆక్రమించిన ప్రాంతాలను కూడా వదలం: ఇజ్రాయెల్



: అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి లైన్ క్లియర్ అయిన నేపథ్యంలో సోమవారం ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఒక అనూహ్యమైన ప్రకటన చేశారు. యూఎస్-ఇరాన్ తాత్కాలిక ఒప్పందం తేలేవరకు లెబనాన్ నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. అంతేకాదు ఇప్పటి వరకు ఆక్రమించిన భూభాగాలను కూడా విడిచిపెట్టమని స్పష్టం చేశారు."అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో చేసుకున్న ఒప్పందం మా చేతుల్ని కట్టిపడేయదు. ఎందుకంటే ఇజ్రాయెల్ అమెరికాకు లోబడి లేదు. మాది ఒక స్వతంత్ర, సార్వభౌమాధికారం కలిగిన దేశం. ఇజ్రాయెల్ పౌరులకు, ఐడీఎఫ్ సైనికులకు, జ్యూయిష్ (యూదు) ప్రజలకు రక్షణ కల్పించడమే మా బాధ్యత. అలాగే వేల సంవత్సరాల పాటు ప్రవాసంలో హింసకు గురైన, చంపబడిన యూదులకు ఇజ్రాయెల్ గడ్డపై భద్రతను కల్పించడం మా చారిత్రక కర్తవ్యం. ఇజ్రాయెల్ భద్రతను పణంగా పెట్టి, అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గిన ప్రతిసారీ, మేము వడ్డీతో సహా భారీగా రక్తాన్ని చెల్లించాల్సి వచ్చింది. ఇది ఓస్లో ఒప్పందం, 2006 లెబనాన్‌తో ఒప్పందం సమయంలో జరిగిది. గాజా నియంత్రణ కాలంలోనూ ఇదే నిజమని మరోసారి రుజువైంది. మేము చాలా స్పష్టంగా ఉన్నాం. మేము అమెరికాను ప్రేమిస్తున్నాం. అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు చెబుతున్నాం. కానీ ఇజ్రాయెల్ ఏమీ బనానా రిపబ్లిక్ (బలహీనమైన దేశం) కాదు."

"నేను మా ప్రధాని మంత్రి ఎప్పుడూ ఒక విషయాన్ని చెబుతుంటాను. అది ఏమిటంటే, ఈ చారిత్రక సమయంలో, ఒక గట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. నా స్టాండ్ చాలా స్పష్టంగా ఉంది. మన భద్రతకు హామీ ఇవ్వని ఈ ఒప్పందంలో మేము భాగస్వాములం కాము. అంతేకాదు అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన ఈ ఒప్పందం మమ్మల్ని ఏ విధంగానూ కట్టిపడేయలేదు. హిజ్బొల్లాను నిర్మూలించడమే మా లక్ష్యం. ఆ విషయంలో మేమీ రాజీపడం. అంతేకాదు మన సైనికులు స్వాధీనం చేసుకొని, ఉగ్రవాద స్థావరాలను తుడిచిపెట్టిన ఏ భూభాగం నుంచి మనం వెనక్కు తగ్గకూడదు. ఉత్తర సరిహద్దు ప్రాంతాల కంచెల వద్ద వేలాది మంది ఉగ్రవాదులు కూర్చునే పాత పరిస్థితికి మనం మళ్లీ వెళ్లకూడదు. ఇజ్రాయెల్‌పై చేసే దాడులను చూస్తూ మనం ఎంత మాత్రం మౌనంగా ఉండకూడదు. మనం ఒక విషయాన్ని స్పష్టం చేయాలి. లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ వైపు వచ్చే ప్రతి డ్రోన్, యూఏవీ లేదా క్షిపణి దాడికి ప్రతిచర్యగా, దహియాపై కచ్చితంగా ఇజ్రాయెల్ దాడి చేయాలి. ఈ వ్యూహాత్మక పట్టును ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకూడదు. వీటన్నింటి కంటే మనం అందరికీ ఒక విషయాన్ని స్పష్టం చేయాలి. అదేమిటంటే, ఇజ్రాయెల్ ప్రజలు 3వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్నవారు. వీరు దేనికీ భయపడని శ్రమజీవులు. సృష్టికర్తపై మాకు నమ్మకం ఉంది. మేము బలమైన గర్వించదగిన దేశంగా, మా మాతృభూమికి తిరిగి వచ్చాం. ఇకపై శత్రువుల ముందు తలదించుకునే ప్రసక్తే లేదు. యూదులు దెబ్బలు తింటూ మౌనంగా ఉండే రోజులు ఎప్పుడో ముగిసిపోయాయి. ఇకపై అలా ఎప్పటికీ జరగదు" అని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.కాగా, అమెరికా- ఇరాన్ ఒప్పందం కుదిరిన తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై డొనాల్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్-యూఎస్ శాంతి ఒప్పందాన్ని నెతన్యాహు దాదాపు చెడగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి వల్లే వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య ఒప్పందం కుదరడంలో జాప్యం జరిగిందని అన్నారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరినందుకు ఇజ్రాయెల్ తమకు ఎంతో కృతజ్ఞతతో ఉండాలని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఒకవేళ ఇరాన్ చేతికి గనుక అణ్వాయుధం చిక్కి ఉంటే, రెండు గంటల్లో ఇజ్రాయెల్ భూమి మీద లేకుండా పోయేదని ట్రంప్ అన్నారు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.